


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :52 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 28 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 52 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 28 OCTOBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## గత ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు

# పక్కదారి పట్టించవద్దు

### ఉపాధి హామీ పథకం పై డిప్యూటీ సీఎం పవన్ కీలక ఆదేశాలు

- పంచాయతీల్లో అభివృద్ధి పనులపై అధికారుల తనిఖీలు
- సమీక్ష నిర్వహించిన పవన్ కల్యాణ్
- ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులకు నిర్దేశం
- ప్రతి దశలోనూ తనిఖీలు చేస్తుండాలని ఆదేశాలు



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో జరిగే ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేస్తుండాలని ఆదేశించారు.

ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు అని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతపై అధికారులు నిన్న తనిఖీలు చేశారు. పనుల తనిఖీపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, ఇతర అధికారులతో పవన్ కల్యాణ్ నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీ ల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడకూడదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉపాధి హామీతోపాటు 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు వచ్చిన క్రమంలో వాటిని సక్రమంగా, పారదర్శకంగా సద్వినియోగం చేయాలని స్పష్టం చేశారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతను అధికారులు తనిఖీ చేశారు. వీటిపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఉపాధి హామీ పథకం అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో పవన్ కళ్యాణ్ ఈ రోజు(ఆదివారం) ఉదయం సమీక్షించారు. ఈ క్రమంలో 2024 -25 సంవత్సరంలో సిమెంట్ రోడ్లు 3,000 కిలోమీటర్లు, బీటీ రోడ్లు 500 కిలోమీటర్లు, గోకులాలు 22,525, ఫారం పాండ్లు 25,000 , 30,000 ఎకరాలకు సంబంధించి నీటి సంరక్షణ కందకాలు చేపట్టామని.. వాటి పనులు పల్లె పండుగ నుంచి మొదలుపెట్టామని తెలిపారు. ఈ పనులు నిర్దేశించిన విధంగా సాగుతున్నాయని వివరించారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. "ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపట్టే పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేయాలి. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలి. పనులు ఏ దశలో ఉన్నాయో కూడా ప్రజలకు తెలియచేస్తే పారదర్శకత వస్తుంది. గత పాలకుల మాదిరి పంచాయతీలకు దక్కాల్సిన నిధులను పక్కదారి పట్టడం లేదు అని ప్రజలకు తెలుస్తుంది.

అదే విధంగా సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డు ల ద్వారా కూడా ఏ పంచాయతీకి ఎంత నిధులు అందాయో, వాటి ద్వారా చేస్తున్న పనులు ఏమిటో కూడా ప్రజలకు వివరించే ప్రక్రియను కూడా ప్రభావవంతంగా చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభ ల నిర్వహణ, పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా పనుల ప్రారంభం జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాయి. అదే విధంగా మనం చేపట్టిన అభివృద్ధి పనులను సైతం నాణ్యంగా పూర్తి చేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలవాలి" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## రుడా ఏర్పాటుకు జీవో విడుదల.. 198 గ్రామాలు విలీనం ప్రతిపాదన



**పెన్ పవర్ డెస్క్:** రామగుండం మున్సిపల్ కార్పొరేష న్ ను రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ గా మారనుంది. ఇందుకోసం జీవో 165 జారీ చేశారు మున్సి పల్ కార్యదర్శి దాన కిషోర్. రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ లోకి రామగుండం నగరపాలక సంస్థలతోపాటు, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలను తీసు కొచ్చారు. రుడా పరిదిలో 198 గ్రామాలను తీసుకు వచ్చారు. రుడా ఏర్పాటు ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు వచ్చే అవకాశముంది. పట్టణీకరణ

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, బాల్క సుమన్ అరెస్ట్



**పెన్ పవర్ డెస్క్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ అయ్యారు. జన్వాధ ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ

వివరాలు 2లో..



## 'దీపావళి కానుక ఇదేనా చంద్రబాబు?'

### వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు

- కరెంటు ఛార్జీలు పెంచడమేనా దీపావళి కానుక
- చంద్రబాబుకు వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూటి ప్రశ్న
- ఎన్నికల నాటి హామీలను గుర్తు చేస్తూ మాజీ సీఎం ట్వీట్

**పెన్ పవర్ డెస్క్:** 'కరెంట్ చార్జీలు పెంచడమేనా, ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక' అంటూ కూటమి ప్రభుత్వంపై వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు చంద్రబాబు ఎన్నికల నాటి హామీలను గుర్తు చేస్తూ వైయస్ జగన్ ఎక్స్ వేదికగా ట్విట్ చేశారు. 'కరెంట్ ఛార్జీలు పెంచడమేనా, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక.. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, అవసరమైతే విద్యుత్ ఛార్జీలను 30 శాతం తగ్గిస్తామని ఎన్నికల

వివరాలు 2లో..

## ఈ నెల 31న తిరుమలలో వీఐపీ దర్శనాలు రద్దు

- అక్టోబరు 31న దీపావళి
- సిఫారసు లేఖలపై వీఐపీ దర్శనాలు అనుమతించబోమన్న టీటీడీ
- ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయింపు



**పెన్ పవర్ డెస్క్:** తిరుమలలో అక్టోబరు 31న వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. దీపావళి ఆస్థానం నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని ఆ రోజున టీటీడీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, దీపావళి రోజున సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలను అనుమతించరు. అయితే ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయింపు ఉంటుంది. దీనిపై టీటీడీ స్పందిస్తూ, అక్టోబరు 30న సిఫారసు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

## జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోంది

- రచ్చకెక్కిన జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారం
- వాళ్ల ఆస్తులతో చంద్రబాబుకు ఏం సంబంధం అన్న పట్టాభి
- చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ చేసుకున్నారా అంటూ ఆగ్రహం

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:** జగన్-షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పందించారు. జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోందని అన్నారు. తాడేపల్లి ఇంటికి

## విజయసాయి కూడా అలాంటివాడే

- జగన్-షర్మిల ఆస్తుల వివాదంలో విజయసాయి వ్యాఖ్యలు
- షర్మిల గొడవ ఆస్తి కోసం కాదని అధికారం కోసం అని విమర్శలు
- చంద్రబాబు కళ్లలో ఆనందం కోసమే షర్మిల మీడియా సమావేశాలు అని వెల్లడి
- ఇది జగన్ ఇచ్చిన స్క్రిప్ట్ కాదని విజయసాయి ప్రమాణం చేయాలన్న షర్మిల

**పెన్ పవర్ డెస్క్:** జగన్-షర్మిల ఆస్తుల పంపకం వివాదం లో తాజాగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా పలు వ్యాఖ్యలు చేశారు. ఆస్తి గొడవ అయితే పరిష్కారం చేసుకోవచ్చని, కానీ ఇది ఆస్తి గొడవ కాదని,



వివరాలు 2లో..

## ఒకేసారి రెండు నగరాల మధ్య రెండు విమానాలు ప్రారంభించడం ఇదే తొలిసారి

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



- విశాఖ-విజయవాడ మధ్య రెండు విమాన సర్వీసులు ప్రారంభం
- రెండు నగరాల మధ్య కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తులు వచ్చాయన్న రామ్మోహన్
- ప్రజల కోరిక మేరకు రెండు విమాన సర్వీసులు ప్రారంభించామని వెల్లడి

వివరాలు 2లో..

## దేశానికి తొలి 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్' కిరీటం..

### 70 దేశాల భామలను వెనక్కి నెట్టి క్రౌన్ అందుకున్న రేచల్ గుప్తా

- బ్యాంకాక్‌లో జరిగిన 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024' పోటీలు
- ఈ విజయంతో 'గ్రాండ్ పీజెంట్ చాయిస్' అవార్డు కూడా రేచల్ సొంతం
- ఈ అవార్డుతో మాజీ మిస్ యూనివర్స్ లారా దత్తా సరసన రేచల్
- గతంలోనూ పలు అందాల పోటీల్లో అవార్డులు గెల్చుకున్న పంజాబ్ భామ
- గ్లోబల్ అంబాసిడర్‌గా ప్రపంచ శాంతి, స్థిరత్వంపై ప్రచారం

**పెన్ పవర్ డెస్క్:** పంజాబ్‌కు చెందిన 20 ఏళ్ల రేచల్ గుప్తా ప్రతిష్ఠాత్మక 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024' కిరీటాన్ని అందుకున్నారు. బ్యాంకాక్‌లో జరిగిన ఈ పోటీల్లో 70 దేశాలకు చెందిన సుందరాంగులు పాల్గొన్నారు. వారందరినీ వెనక్కి నెట్టి రేచల్ టైటిల్ సాధించారు. ఈ విజయంతో రేచల్ 'గ్రాండ్ పీజెంట్ చాయిస్' అవార్డును కూడా గెలుచుకుని మిస్ యూనివర్స్ 2000 లారా దత్తా సరసన చేరారు. ఈ విజయాన్ని

వివరాలు 2లో..



## ఆ ఐదుగురు నేతల బాటలో నడుస్తాం



**పెన్ పవర్ డెస్క్:** టీవీకే పార్టీ తొలి రాష్ట్ర సభలో ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రసింగించారు. తొలిసభలోనే జాతి నిర్మాతలు బీఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, కామ రాజ్, వేలు నాచియార్, అంజలై అమ్మాళ్అడుగు జాడల్లో తమిళిగ వెత్రి కగజం పార్టీ పయనిస్తుందని అన్నారు. రాజకీయాల్లో మేం చాలా చిన్న పిల్లలమని చాలా మంది వ్యాఖ్యానించారు. కానీ మేం ఆత్మవిశ్వాసం ముందుకు వెళతామని టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రకటిం చారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ తొలి ప్రసంగంలో బీజేపీ, డీఎంకేలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ, డీఎంకేలు అనుసరిస్తున్న ఫాసిజం, ద్రవిడ మోడల్ ను పై విరుచుకుపడ్డాడు. తనను ఆర్టిస్ట్ గా పిలిచే విమర్శకులకు ఘాటు సమాధానం చెప్పారు. ఒకనాడు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలల్లో ప్రభంజనం సృష్టించిన ఎంజీఆర్, ఎన్టీఆర్ లు నటులు, ఆతర్వాతే రాజకీయాల్లో వచ్చారని అన్నారు.

## ఎడిటర్ వ్యూ

# నరాలు తెగే ఉత్కంటగా మారిన అమెరికా అధ్యక్ష ఎన్నిక

గతానికి భిన్నంగా తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు నడుస్తోంది. గడిచిన నాలుగైదు దశాబ్దాలుగా ఎప్పుడూ లేనంత ఉత్కంట తాజా ఎన్నికల్లో కనిపిస్తోంది. ఎప్పుడు అధ్యక్ష ఎన్నికలు నిర్వహించిన మెజార్టీ ఎవరికి ఉంది? ఎన్నిక ఎవరికి అనుకూలంగా ఉండనుందన్న విషయాన్ని తెలిపేలాసర్వే ఫలితాలు ఉండేవి. అందుకు భిన్నంగా ఈసారి ఇరువురు అభ్యర్థులు పోటాపోటీగా ఉన్నారు. దీంతో.. తుది ఫలితం ఎలా ఉంటుందన్నది అంచనాలకు అందని రీతిలో తయారైంది.రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్ బరిలో ఉన్నారు. ఇప్పటికే ఒకసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టి.. గత ఎన్నికల్లో ఓటమి చవి చూసిన ఆయన.. ఈసారి ఎలాగైనా అధ్యక్ష పీఠాన్ని సొంతం చేసుకోవాలని తపిస్తున్నారు. డెమొక్రాట్ల అభ్యర్థిగా దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారీస్ బరిలో ఉన్నారు. తొలిసారి అధ్యక్ష బరిలో దిగిన ఆమె.. ట్రంప్ కు గట్టి పోటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఎన్నికలకు తుది గడువు దగ్గరపడుతున్న కొద్దీ.. ఇరువురి మధ్య పోటీ అంతకంతకూ తీవ్రం కావటం.. ఇద్దరిలో ఏ ఒక్కరు తగ్గకపోవటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.నరాలు తెగే ఉత్కంటలా ఎన్నికల సర్వే ఫలితాలు వెలువడుతున్నాయి. పోలింగ్ కు ఇంకా పది రోజులు మాత్రమే సమయం ఉంది. ఈ సందర్భంగా చేసిన సర్వేల్లో ఇరువురు సమానంగా ఉన్నారు. స్వింగ్ రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉండటంతో.. తుది ఫలితం ఎలా ఉంటుందన్న అంచనాపై ఎవరూ ఒక మాటను చెప్పలేని పరిస్థితి నెలకొంది. సీఎన్ఎన్ నిర్వహించిన తుది పోల్ లో ట్రంప్.. హారిస్ లకు చెరో47 శాతం మద్దతు పలుకుతున్నట్లు పేర్కొంది. న్యూయార్క్ టైమ్స్, సియానా కాలేజ్ నిర్వహించిన తుది సర్వేలో చెరో 48 శాతం ఓటర్ల మద్దతు ఇద్దరికి సమానంగా వచ్చినట్లు పేర్కొంది.ఫైనాన్షియల్ టైమ్స్, వర్సిటీ ఆఫ్ మిషిగన్ కు చెందిన రాస్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సర్వేలో ట్రంప్ నకు 44శాతం మంది.. హారిస్ కు 43 శాతం మంది మద్దతు పలికినట్లుగా పేర్కొంది. ఫైవ్ థర్టీఎయిట్ అనే సంస్థ పోల్ సర్వే నిర్వహించగా.. పోల్ ట్రాకర్ లో హారిస్ 1.7 శాతం అధిక్యంలో ఉన్నట్లుగా వెల్లడించింది. ఎన్నికల ఫలితంలో కీలకమైన జార్జియా, మిషిగన్, ఆరిజోనా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, విస్కాన్సిన్, నెవడాల్లోనూ ఇరువురి మధ్య పోటీ పోటాపోటీగా ఉంది.తుది ప్రచారంలో మహిళల సంతాన హక్కుల మీద హారిస్ ఫోకస్ చేస్తే.. ట్రంప్ అక్రమవలసల్ని లక్ష్యంగా చేసుకొనివ్యాఖ్యలు చేస్తున్నారు. విదేశాలు వద్దనుకున్న చెత్తనంతా అమెరికాలో డంప్ చేస్తున్నట్లుగా అక్రమ వలసలపై ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు.టెక్సాస్ తో సహా 14 రాష్ట్రాల్లో అబార్షన్ మీద నిషేధం ఉండగా దానిని ఎత్తేసేందుకు ప్రయత్నం చేస్తానని హారిస్ సభల్లో హామీ ఇస్తున్నారు. మొత్తంగా తుది ఫలితం మహా టెన్షన్ గా మారిందని చెప్పక తప్పదు.

# ఒకేసారి రెండు నగరాల మధ్య రెండు విమానాలు ప్రారంభించడం ఇదే తొలిసారి

**పెన్ పవర్ డెస్క్:**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇవాళ విశాఖ పర్యటనకు వచ్చారు. విశాఖ విమానాశ్రయంలో ఆయన రెండు కొత్త విమాన సర్వీసులు ప్రారంభించారు. ఈ రెండు విమాన సర్వీసుల్లో ఒకటి ఎయిరిండియా కాగా, మరొకటి ఇండిగో. ఈ రెండు విమానాలు విశాఖ-విజయవాడ మధ్య తిరగనున్నాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, విశాఖ-విజయవాడ మధ్య ఫ్లైట్ కనెక్టివిటీ పెంచాలని చాలా విజ్ఞప్తులు వచ్చాయని అన్నారు. ప్రజల కోరిక మేరకు రెండు నగరాల మధ్య రెండు విమాన సర్వీసులను ప్రారంభించామని తెలిపారు. ఒకేసారి రెండు నగరాల మధ్య రెండు విమానాలు ప్రారంభించడం ఇదే తొలిసారి అని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆయా రూట్లలో ఎక్కువ సీట్లు అందుబాటులోకి వస్తే టికెట్ ధరలు తగ్గుతాయని వివరించారు. విశాఖ-విజయవాడ మధ్య విమాన టికెట్ బహుశా రూ.3 వేలు ఉండొచ్చని పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ క్రమంలో విశాఖ-గోవా మధ్య కూడా విమాన సర్వీసులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, భవిష్యత్తులో విశాఖ నుంచి అత్యధిక కనెక్టివిటీలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. భోగాపురంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఎయిర్ సర్వీస్ యూనివర్సిటీని భోగాపురంలో నెలకొల్పాలని నిర్ణయించామని వెల్లడించారు.

ఎయిర్ కార్గోపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని, ఆ దిశగా ఇప్పటికే కొన్ని సమావేశాలు జరిగాయని అన్నారు. త్వరలో విశాఖ నుంచి అంతర్జాతీయ ఎయిర్ కార్గో సేవలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఏపీలో విమానయాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు.

**నూతన విమాన సర్వీసుల టైమింగ్స్**

ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్... ఉదయం 9.35 గంటలకు విశాఖపట్నంలో ప్రారంభమై, 10.35 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో రాత్రి 7.55 గంటలకు బయలుదేరి, 9 గంటలకు విశాఖ చేరుతుంది.

అలాగే ఇండిగో సర్వీసు రోజూ రాత్రి 7.15 గంటలకు విజయవాడలో బయలుదేరి 8.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 8.45 గంటలకు విశాఖలో బయలుదేరి, 9.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.

# 'దీపావళి కానుక ఇదేనా చంద్రబాబు?'

- మొదటి పేజీ తరువాయి

ముందు ప్రచారంలో మీరిచ్చిన హామీ ఏమైంది చంద్రబాబు? టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే విద్యుత్తు ఛార్జీలను తగ్గించే వాళ్లం అని చెప్పిన మీరు ప్రజలు ఎంత వద్దని వేడుకున్నా వినిపించుకోకుండా రూ.6,072.86 కోట్ల భారం వేయడం భావ్యమేనా చంద్రబాబూ? ఎన్నికల ముందు అధికారం కోసం ఇచ్చిన హామీ మేరకు, ఈ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని వినియోగదారులు చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం ఎందుకు పెడచెవిన పెట్టింది. ప్రజలపై అదనపు ఛార్జీలను వేయడమేనా మీ విజన్. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంత భారీ స్థాయిలో విద్యుత్ ఛార్జీలు పెంచి మాట తప్పడమే మీ నైజమని మరోసారి రుజువు చేశారు అంటూ వైయస్ జగన్ ధ్వజమెత్తారు.

# విజయసాయి కూడా అలాంటివాడే

- మొదటి పేజీ తరువాయి

అధికారం కోసం గొడవ అని విజయసాయిరెడ్డి విమర్శలు చేశారు. చంద్రబాబు కళ్లలో ఆనందం కోసమే షర్మిల మీడియా సమావేశాలు పెడుతుందని, షర్మిల మీడియా సమావేశాల్లో 95 శాతం జగన్ ను విమర్శించడమే ఉంటుందని వివరించారు. అసలు, జగన్ కు షర్మిల రాసిన లేఖ చంద్రబాబుకు ఎలా చేరిందని విజయసాయి ప్రశ్నించారు. విజయసాయి వ్యాఖ్యలపై షర్మిల బదులిచ్చారు. విజయసాయి మాట్లాడిందంతా జగన్ ఇచ్చిన స్క్రిప్టేనని అన్నారు. జగన్ ఇచ్చిన స్క్రిప్ట్ చదవలేదని విజయసాయిరెడ్డి ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. ఆస్తుల్లో నలుగురు బిడ్డలకు వాటా అని నాడు వైఎస్సార్ కరాఖండీగా తీర్మానించారని షర్మిల స్పష్టం చేశారు. ఆస్తుల పంపకంపై వైఎస్సార్ నిర్ణయం అబద్ధమని మీ బిడ్డలపై ప్రమాణం చేయగలరా? విజయసాయిరెడ్డిని ప్రశ్నించారు. విజయసాయి కూడా జగన్ మోచేతి నీళ్లు తాగిన వ్యక్తే... విజయసాయి రాజకీయంగా, ఆర్థికంగా జగన్ వల్ల బలపడ్డారు... విజయసాయి ఇలా మాట్లాడడంలో ఆశ్చర్యమేమీ లేదు అంటూ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

"కేసుల నుంచి బయటపడేందుకు పొన్నవోలుతో కలిసి జగన్ కుట్ర చేయలేదా? కుట్ర చేయకపోతే జగన్ ముఖ్యమంత్రిగా కాగానే పొన్నవోలుకు ఏజీ పదవి ఎందుకు ఇచ్చారు? సొంత ప్రయోజనాల కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషపు నాగు జగన్" అని ధ్వజమెత్తారు. ఇక, వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదు అని షర్మిల స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని వైఎస్సార్ రెండు పర్యాయాలు అధికారంలోకి తీసుకువచ్చారని వెల్లడించారు. బంగారు బాతును ఎవరూ చంపుకోరు... సొంత కళ్లను ఎవరూ పొడుచుకోరు అని వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, బాల్క సుమన్ అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

కేసు దర్యాప్తులో భాగంగా రాయదుర్గంలోని కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల నివాసం ఉంటున్న ఓరియన్ విల్లాలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. అయితే, అరెస్ట్ వారెంట్ లేకుండా ఎలా సోదాలు చేస్తారంటూ ఎక్సైజ్ అధికారులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు అడ్డుకున్నారు. విధులకు అటంకం కలిగించొద్దని పోలీసులు నచ్చజెప్పినప్పటికీ బీఆర్ఎస్ శ్రేణులు వెనక్కి తగ్గలేదు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఓరియన్ విల్లాకు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోవడం.. అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. కాగా, రాయదుర్గంలోని రాజ్ పాకాల విల్లాలో భారీగా విదేశీ మద్యం ఉందన్న అనుమానంతో పోలీసులు దాడి చేసేందుకు ప్రయత్నించగా.. రాజ్ పాకాల విల్లాకు తాళం వేసి ఉంది. దీంతో అతడి సోదరుడు శైలేంద్ర పాకాల నివాసంలో ఎక్సైజ్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. న్యాయవాది సమక్షంలో శైలేంద్ర పాకాల విల్లాలో తనిఖీలు కొనసాగుతున్నాయి. దీంతో ఓరియన్ విల్లాలో హైడ్రామా నెలకొంది.

# జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోంది

- మొదటి పేజీ తరువాయి

ఊడిగం చేసే ముఠాగా సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఉన్నారని విమర్శించారు. తాడేపల్లి ఇంటి నుంచి ఆదేశాలు రాగానే చెప్పింది చెప్పినట్టు చేస్తారు అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు చేతిలో షర్మిల కీలుబొమ్మగా మారిందని ప్రచారం చేస్తున్నారని పట్టాభి మండిపడ్డారు. "జగన్ కు, తనకు మధ్య 2019లో ఒప్పందం కుదిరిందని షర్మిల చెబుతున్నారు. ఆస్తుల పంపంకం విషయమై ఎంవోయూ జరిగిందని షర్మిల అంటున్నారు. కానీ జగన్ ఆ ఒప్పందానికి కట్టుబడకుండా తనపైనా, తల్లిపైనా కేసు పెట్టినట్టు ఆమె ఆరోపిస్తున్నారు.

మరి, చంద్రబాబు సమక్షంలో జగన్, షర్మిల మధ్య ఎంవోయూ జరిగిందా? జగన్, షర్మిల కుటుంబ వ్యవహారాలో చంద్రబాబుకు ఏం సంబంధం? లేకపోతే, జగన్ తో చంద్రబాబే కోర్టులో పిటిషన్ వేయించారా? మీ నాయకుడు ఎవరికి చెప్పి కోర్టులో పిటిషన్ వేశారు? సొంత తల్లి, చెల్లిని కోర్టుకు ఈడ్చి రచ్చ చేసింది

మీ నాయకుడే! పైగా... ఇది చాలా చిన్న విషయం... ఘర్ ఘర్ కీ కహానీ అని జగన్ చెప్పారు. మీరు చేసే తప్పుడు పనులను అందరికీ ఆపాదించే ప్రయత్నం చేయొద్దు" అంటూ పట్టాభి హితవు పలికారు.

## రుడా ఏర్పాటుకు జీవో విడుదల..

### 198 గ్రామాలు విలీనం ప్రతిపాదన

- మొదటి పేజీ తరువాయి

పెరుగుతుంది. రుడాతో గ్రామాల అభివృద్ధి జరుగనుంది. అభివృద్ధి చేసుకోవ డానికి నిధుల కొరత ఉండదు. రుడా పరిధిలో ఉన్న పట్టణాలు, గ్రామాలకు దీని నిధులు కేటాయించుకోవచ్చు.

## దేశానికి తొలి 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్' కిరీటం..

- మొదటి పేజీ తరువాయి

రేచల్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసుకున్నారు. భారతదేశ చరిత్రలోనే తొలిసారి గోల్డెన్ క్రౌన్‌ను గెలుచుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో మిస్ గ్రాండ్ ఇండియా టైటిల్ గెలుచుకున్న రేచల్ మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీలకు అర్హత సాధించారు. రేచల్ 2022లో 'మిస్ సూపర్ టాలెంట్ ఆఫ్ ద వరల్డ్' టైటిల్ కూడా సాధించారు. ఇన్‌స్టాలో ఆమెకు మిలియన్ మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పుడు మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024 విజేతగా నిలిచిన ఆమె గ్లోబల్ అంబాసిడర్‌గా ప్రపంచ శాంతి, స్థిరత్వంపై ప్రచారం కల్పిస్తారు.

## చట్టంలో మార్పులు చేస్తున్నాం.. ఫేక్ కాల్ చేస్తే ఇక అంతే: మంత్రి రామ్మోహన్ నాయుడు




విశాఖపట్నం: విమానాలకు వరుస బాంబ్ బెదిరింపులు ఇటీవల దేశంలో సంచలనం రేపుతున్నాయి. గడిచిన 10 రోజుల్లో దాదాపు 200 విమానాలకు బాంబ్ బెదిరింపులు వచ్చాయి. ఈ క్రమంలో విమానాలకు వస్తోన్న వరుస బాంబ్ థ్రెట్స్ పై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మరోసారి స్పందించారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఆదివారం (అక్టోబర్ 27) ఆయన మీడియాతో మాట్లాడుతూ..- విమానాలకు వస్తున్న బాంబు బెదిరింపులపై కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని తెలిపారు.విమానాల్లో బాంబులు ఉన్నాయంటూ- సోషల్ మీడియా ద్వారా ఫేక్ ప్రచారం జరుగుతోందని.. దీనిపై లోతైన దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు.- విచారణ తరువాత బాంబు బెదిరింపుల తప్పుడు ప్రచారం వెనుక ఎవరున్నారనే దానిపై స్పష్టత వస్తుందన్నారు.- బాంబు బెదిరింపులను అరికట్టడానికి ట్విట్టర్, లా ఏజెన్సీలు, ఇంటిలిజెన్స్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు.-


సివిల్ ఏవియేషన్‌లో ఉన్న రెండు చట్టాలలో మార్పులు చేస్తున్నామని వెల్లడించారు. -నూతన చట్టం తీసుకువచ్చి బాంబు బెదిరింపులకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.- బాంబు బెదిరింపులకు పాల్పడుతున్నవారికి విమాన ప్రయాణం నిషేధించాలని ఆలోచన చేస్తున్నామని పేర్కొన్నారు. -రాష్ట్రంలో త్వరలో సి ప్లైన్లు అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు.

## గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని అక్రమ లేఅవుట్లపై చర్యలు




గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ లేఅవుట్లపై అధికారులు కొరడా ఝుళిపించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో ఆర్టీసీ ఆఫీసు రోడ్డు, సీతయ్యడొంక రోడ్డులోని లేఅవుట్లలో బోర్డులు, హద్దురాళ్లు తొలగించారు. అక్రమ లేఅవుట్లపై ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న కార్పొరేషన్ అధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ... గుంటూరులో ఇప్పటివరకు 40 అక్రమ లేఅవుట్లను గుర్తించామని వెల్లడించారు. అనధికార లేఅవుట్లపై వారం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు. అనధికార లేఅవుట్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ వివరించారు. అనధికార లేఅవుట్ల యజమానులకు నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. అనధికార లేఅవుట్ల వల్ల ల్యాండ్ టైటిల్ వివాదాలు, కోర్టు కేసులు, మౌలిక సదుపాయాల సమస్యలు వస్తాయని... ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. అక్రమ లేఅవుట్లలో ఇళ్లు, స్థలాలు తీసుకుంటే అనేక రకాలుగా నష్టపోతారని స్పష్టం చేశారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో అన్ని రకాల అనుమతులున్న లేఅవుట్లు చాలా ఉన్నాయని, వాటిలోనే ఇళ్లు, ప్లాట్లు తీసుకోవాలని సూచించారు.

# అనివేటి మండప నిర్మాణానికి వితరణ



**కందుకూరు పెన్ పవర్ అక్టోబర్ 27**

కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణం మొదటి దశ పూర్తయి, రెండవ దశ అనివేటి మండప నిర్మాణం జరుగుతుంది. భక్తులు తమ వంతు తాముగా విరాళాలు అందజేస్తున్నారు. ఆదివారం మంచిరాజు వెంకట మురళీమోహన్ ధర్మపత్ని చంగాళ అపర్ణ రూ. 25,116 కోయగుంట్ల బాల అంకయ్య ధర్మపత్ని రమణమ్మ రూ. 5,116 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి అనుగ్రహం ఉంటుందని అన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు




# వంటింట్లో దీపావళి వెలుగు

**ఉచిత గ్యాస్ పంపిణీకి సమాయత్తం**

**తెల్లకార్డు దారులందరూ అర్హులేనా.?**

**మార్గదర్శకాల కోసం ఎదురుచూపు**





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు అక్టోబర్ 27**

నిరుపేద కుటుంబాలకు దీపావళి ముందే వచ్చింది. గత ఎన్నికల్లో తెదేపా కూటమి ఇచ్చిన మరో హామీని నెరవేర్చింది. దీపావళి నుంచి దీపం పథకం కింద వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలెండర్లను ఉచితంగా ఇవ్వనుంది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు త్వరలోనే పౌరసరఫరాల శాఖకు అందనున్నాయి. జిల్లాలో గ్యాస్ కనెక్షన్లు, పథకాల వారీగా ఉన్న లబ్ధిదారుల వివరాలను అధికారులు సిద్ధం చేశారు.ప్రస్తుతం సిలిండర్ ధర రూ.827గా ఉంది. ఏడాదికి మూడు సిలిండర్లు అంటే ఇప్పుడున్న ధరల ప్రకారం ఒక్కో కుటుంబానికి రూ.2,481 ఆదా అయినట్టే. భారీ రాయితీతో కూడిన పథకం కావడంతో రాయితీ సిలిండర్లు నల్లబజారుకు తరలిపోకుండా ఉండేలా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోనుంది. జిల్లాలో గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేయించుకుంటున్నారు. ఒక్కో ఏజెన్సీ పరిధిలో సగానికి పైగానే ఈ ప్రక్రియ పూర్తయిందని యంత్రాంగం చెబుతోంది. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే తదుపరి చర్యలు చేపట్టేందుకు సమాయత్తమవుతోంది. లబ్ధిదారులు గురువారం నుంచి వంట గ్యాస్ బుక్ చేసుకోవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అక్టోబరు 31న బుక్ చేసుకున్నా ఉచితంగానే ఇస్తారు. సిలిండరు అందుకున్నరెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలకు రాయితీ సొమ్ము జమ చేసేలా ప్రభుత్వం చర్యలుతీసుకుంటోంది.

**లబ్ధిదారుల్లో గందరగోళం..**

దీపావళి పండుగ నుంచి ఉచిత గ్యాస్ పంఫిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకానికి ఎవరు అర్హులు, గ్యాస్ బుకింగ్ ఎలా అనే మార్గదర్శకాలు విడుదల కాలేదు. సమయం దగ్గర పడుతున్నా ఇంకా మార్గదర్శకాలు విడుదల కాకపోవడంతో గ్యాస్ సిలిండర్లు ఎవరు బుక్ చేసుకోవాలనే గందరగోళం నెలకొంది. తెల్లకార్డుదారుకు ఉచిత గ్యాస్ సిలిండర్లు సౌకర్యం అందే అవకాశాలున్నాయి. గతంలో టీడీపీ పాలనలోనే దీపం పథకం ప్రవేశపెట్టి పేదవర్గాలకు గ్యాస్ కనెక్షన్లును అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకంలో పేదరికం దిగువ కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లును అందించింది. ఇక సీఎస్ఆర్ కనెక్షన్లు కూడా పేదలకే అందించారు. ఈ పథకాలు లేని సమయంలో కూడా తెల్ల కార్డుదారులు సాధారణ గ్యాస్ కనెక్షన్లు పొందారు. ప్రస్తుతం ఉచిత గ్యాస్ పంపిణీ పథకం ఎవరికి వర్తిస్తుందో తెలియడానికి మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉంది.

ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో పేద వర్గాలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. ఆ హామీని దీపావళి పండుగ నుంచి నెరవేర్చటానికి రాష్ట్ర ప్రభు త్వం సన్నాహాలు చేస్తోంది. ముందుగా అర్హులైన వారు గ్యాస్ బుక్ చేసుకుంటే వారు ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం గ్యాస్ ధర చెల్లించాలి. వారికి ప్రభుత్వం అందించే సబ్సిడీ సొమ్ములు వారివారి బ్యాంకు ఖాతాల్లో మూడు రోజుల్లో జమ అవుతాయని చెబుతున్నారు. గ్యాస్ ఎప్పుడు బుక్ చేసుకోవాలి, ఎవరెవరు బుకింగ్ చేసుకోవాలి అన్నవిషయాలకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉంది.

**పేద వర్గాలకు ఊరట....**

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలులోకి వస్తోందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఉచిత గ్యాస్ విషయంపైనే చర్చలు కొనసాగుతున్నాయి. ఉచిత గ్యాస్ కోసం తెల్లకార్డుదారులు ఎదురుచూపులు చూస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా లభిస్తే తమకు గ్యాస్ భారం తప్పుతుందన్న భావన వారిలో కనిపిస్తోంది. చిన్న కుటుంబాలు వారికి ఈ మూడు గ్యాస్ సిలిండర్లు ఏడాదికి సరిపోతాయని చెబుతున్నారు. అదనంగా గ్యాస్ సిలిండర్ కావాలంటే సొమ్ములు చెల్లించాల్సి ఉంటుందంటున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## గ్రామ సచివాలయాలు ప్రజలకు

# జవాబు దారీగా పని చేయాలి

**ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేయాలి.**

**సచివాలయ ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలి.**

**ఉదయం 10:00 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా సచివాలయాల్లోనే ఉండాలి.**

**బయటకు వెళ్లే ఉద్యోగులు మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేసి వెళ్లాలి.**

**చింతలపల్లి, రెడ్డిచర్ల గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27**

గ్రామ సచివాలయాలు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఈ ఓ ఆర్ డి డి బ్రహ్మయ్య తెలిపారు. కొమరోలు మండలం చింతలపల్లి లోని గ్రామ సచివాలయాన్ని, రెడ్డి చర్ల లోని గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో, ఈవో ఆర్డీలు ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆ సందర్భంగా గ్రామ సచివాలయ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా గ్రామ సచివాలయం చేరుకొని సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సచివాలయంలోనే ఉండాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేసి వెళ్లాలన్నారు. సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ,గ్రామ సచివాలయాలకు వస్తున్న ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామ సచివాలయంలో హాజరు రిజిస్టరు, విజిటింగ్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్ తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఏర్పడితే తమ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు. గ్రామ సచివాలయాలు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేసే విధంగా గ్రామ సచివాలయాల కార్యదర్శులు కృషి చేయాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తరగతుల విలీనం రద్దు

**పాత పద్ధతిలోనే ఉపాధ్యాయుల సర్దుబాటు**

**జగన్ సర్కారు తీసుకొచ్చిన జీవో 117 రద్దు**

**వచ్చే విద్యా సంవత్సరంలో అమలు**




**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు అక్టోబర్ 27:**

ఏపీలో కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 117ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దాంతో ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ అధికారంలోకి వస్తే విద్యా శాఖలో వైసీపీ తీసుకువచ్చిన జీవో 117 రద్దు చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ జీవో 117 రద్దు చేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాత పద్ధతిని అమలు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్ విజయరామ రాజు ఈనెల 19వ తేదీన వెల్లడించారు. ఒక్కొక్క జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో కలిపి మొత్తం 2.50 లక్షల మంది పైగా విద్యార్థులు ఉన్నారు. జిల్లాలో అనేక పాఠశాలలలో తరగ తుల విలీనం చేసారు. జీవో నెంబర్ 117 ప్రకారం 3,4,5 తరగతులను జిల్లా పరిషత్ పాఠశాలల్లో విలీనం చేశారు. ఈ జీవో ప్రకారం మొదటి సంవత్సరం 1 కిలోమీటర్ లోపు ఉన్న పాఠశాలలను విలీనం చేశారు. రెండో సంవత్సరం 2 కిలోమీటర్ల లోపు పాఠశాలలు, మూడో సంవత్సరం 3 కిలోమీటర్ల లోపు పాఠశాలలను విలీనం చేయాల్సి ఉంది. ప్రభుత్వం మారిన కారణంగా రెండు మూడు దశలను నిలుపుదల చేశారు.

**ఉపాధ్యాయుల సర్దుబాటు...:** జీవో నెంబర్ 117 అమలు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 29,992 మంది ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నారని రాష్ట్ర విద్యా శాఖ నిర్ణయించింది. అందులో స్కూల్ అసిస్టెంట్లు 8,773 మంది, ఎస్జీటీలు 20,469 మంది, ఎయిడెడ్ లో 750 మంది ఉన్నారు. ఈ జీవో తో 12 వేల ప్రాథమిక పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. ఇప్పుడు కూడా అదే జీవో ఆధారంగా ఉత్తర్వులు ఇచ్చారు. దీనివల్ల మరో 4-5 వేల పాఠశాలలు సింగిల్ టీచర్ గా మిగు లుతాయని అంచనా ఉంది. ఇంత పెద్ద ఎత్తున ఉపాధ్యా యుల మిగులు కనిపిస్తుంటే కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియా మకం జరిగితే ఎలా సర్దుబాటు చేస్తారని తొలుత ఉపా ధ్యాయ సంఘాలు ప్రశ్నించాయి. దానికి అనుగుణంగానే కూటమి ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 117 ని రద్దు చేసింది. ఈ జీవో రద్దు పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## దిగి వస్తున్న టమోటా ధర

# కొండెక్కుతున్న ఇతర కూరగాయ ధరలు

**ఏ కూరగాయ ధర చూసిన కిలో 80 రూపాయల పైగానే**

**పేదల జీవితాలతో ఆటలాడుకుంటున్న కూరగాయల ధరలు.**

**కూరగాయల పేర్లు చెబితేనే హడలి పోతున్న పేదల నిరుపేదలు.**

**కూరగాయల ధరలు పెరగడంతో కడుపునిండా భోజనం చేయలేకపోతున్నామని వాపోతున్న పేదలు.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27.**

కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతూ, పేదలకు కడుపునిండా తిండి లేకుండా చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు టమోటా ధర సెంచరీ దాటి పేద నిరుపేదలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అయితే టమోటా ధర గత వారం రోజులుగా తగ్గు ముఖం పట్టింది. మెల్ల మెల్లగా తగ్గుతూ ప్రస్తుతం మార్కెట్లో కిలో టమోటా ధర నాణ్యమైనవి 40 రూపాయలుగా , రెండవ రకం 30 రూపాయలుగా పలుకుతున్నాయి .దీనితో పేద నిరుపేదలు కొంత ఊరట చెందుతున్నారు .అయితే మిగిలిన కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి . ఏ కూరగాయ ధర చూసిన కిలో 80 రూపాయలు పైగానే పలుకుతున్నది .బీన్స్ కిలో ఏకంగా 200 రూపాయలుగా విక్రయిస్తున్నారు. ఇక బీర కిలో 100 రూపాయలు పలుకుతుండగా, మిర్చి కిలో 80 రూపాయలు ,బెండ కిలో 80 రూపాయలు ,చిక్కుళ్ళు కిలో 90 రూపాయల నుంచి వంద రూపాయలుగా పలుకుతున్నాయి. బెండ కిలో 80 రూపాయలు ,దొండ 80 రూపాయలు ,బంగాళాదుంప 80 రూపాయలు, బీట్రూట్ కిలో 60 రూపాయలుగా పలుకుతుండగా, క్యాబేజీలు 50 రూపాయలుగా విక్రయిస్తున్నారు . అన్నిటికంటే చౌకగా లభించే వంకాయ ధర కూడా కిలో 80 రూపాయలకు చేరింది .గత వారం వరకు కిలో 60 రూపాయలుగా పలికిన కూరగాయల ధరలు ప్రస్తుతం మార్కెట్లో 80 రూపాయల నుంచి 100 రూపాయలుగా పలుకుతున్నాయి. దీనితో పేదల నిరుపేదలు తీవ్ర ఆందోళన గురవుతున్నారు .కూరగాయల ధరలపరితంగా పెరగడంతో కడుపునిండా తిండి కూడా తినలేక పోతున్నామని వారు వాపోతున్నారు. టమోటా ధర తగ్గిందని ఊరట చెందేలోపే ఇతర కూరగాయలు ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయని, ఇలా ఎన్ని రోజులు ఇలా పెరిగిన ధరలు కొనసాగుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరగటంపై వ్యాపారస్తులను ప్రశ్నించగా ఇటీవల కురిసిన వర్షాలకు కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని అందువల్ల ధరలు పెరిగాయని వారు చెబుతున్నారు.

## పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు







**దొనకొండ అక్టోబర్ 27 పెన్ పవర్**

మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఆదివారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ వారితో పాటు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, వెలుగు ఆఫీస్ సిబ్బంది తదితర అధికారులు. ఈ కార్యక్రమం లో దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు నియోజకవర్గ బి సి సంగం అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, నారపురెడ్డి, పోలేపల్లి గ్రామా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆత్మీమ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులుతో గిద్దలూరు నేతలు



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 27**

20 సూత్రాల కమిటీ అమలు చైర్మన్ లంకా దినకర్ ఆత్మీయ సమ్మేళనం లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పి వి శివా రెడ్డి ,జిల్లా ఇన్చార్జి పి రవి శంకర్ ల తో ఒంగోలు లో ఏ వన్ ఫంక్షన్ లో కలసిన జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొని అసెంబ్లీ లో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చర్చించారు. ఈ సమావేశం లో గిద్దలూరు అసెంబ్లీ జిల్లా లో అత్యధిక సభ్యత్వాలు నమోదుకు పనిచేయాలని జిల్లా అధ్యక్షులు నాయకులు అందరూ పని చేయాలని కోరారు.

## అమ్మపాలెం పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం



**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 27**

మండలంలోని అమ్మపాలెం గ్రామ పంచాయతీలోని అమ్మపాలెం , బంగారక్క పాలెం రెండు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు సర్పంచ్ చెన్నిబోయిన ఓబులుకొండయ్య ఆద్వర్యంలో ఆదివారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు . అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు . ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని దీంతో గ్రామపంచాయతీలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. రెండు గ్రామాల్లోని వీది వీధిలో బ్లీచింగ్ చల్లించి ఫాగింగ్ చేయించినట్లు తెలిపారు. ప్రజలందరూవ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట వైకాపా నాయకులు చెన్నిబోయిన శ్రీను, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థి ఎంపిక

**పెద్ద దోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 27**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుచున్న యు. మౌర్య చంద్ర సిద్ధార్థ 9.వ.తరగతి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ -17 క్యాటగిరి అథ్లెటిక్స్ ఈవెంట్స్ హై జంప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ .వి. నారాయణరెడ్డి గారు, మరియు ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ - హెచ్. రామా నాయక్ తెలిపారు. ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక కార్యక్రమం ఎస్.జి.ఎఫ్. జిల్లా కార్యదర్శి హాజీరా బేగం వారి పర్యవేక్షణలో ఈ నెల అక్టోబర్25 వ. తేదిన టి.ఆర్.ఆర్. జూనియర్ కళాశాల, కందుకూరు నందు అథ్లెటిక్స్ ఈవెంట్స్ హై జంప్ క్రీడా పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం నిలిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు మౌర్య చంద్ర సిద్ధార్థ ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి వేదిక రాష్ట్ర స్థాయి "అథ్లెటిక్స్ ఈవెంట్స్ క్రీడా పోటీలు" వచ్చే నెల నవంబర్ - 3 , 4 వ.తేదీ వరకు కె.ఆర్. స్టేడియం, శ్రీకాకుళం జిల్లాలో జరగనున్న అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో యు. మౌర్య చంద్ర సిద్ధార్థ ప్రాతినిధ్యం వహించనున్నారు. అభినందనల వెల్లు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి మౌర్య చంద్ర సిద్ధార్థ ను మరియు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తీర్చి దిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ గారిని, హెచ్ . రామా నాయక్ గారిని ... పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.వి. నారాయణరెడ్డి గారు , స్టాఫ్ సెక్రటరీ వి. నాగమూర్తి గారు, సీనియర్ ఉపాధ్యాయులు విజయ మాణిక్యం గారు, అనసూయ దేవి, కిరణ్



కుమార్, పోలయ్య, మీటే నాయక్, వెంకట శివ కుమారి, చంద్రమౌళి గారు, శిరీష రాణి, ఆంజనేయులు, ఆవులయ్య గారు, లక్ష్మీనారాయణ



మరియు ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేశారు.

## ఒంగోలు టీడీపీ నాయకులు మీద జనసేన నాయకుల ఆగ్రహం

### జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 27**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రజల కోసం జనసేన టీడీపీ బీజేపీ అధినేతలు పొత్తు పెట్టుకొని ప్రజల తీర్పు కోరడం జరిగింది పని జనసేన ప్రకాశం జిల్లా కార్యదర్శి లంక నరసింహారావు పేర్కొన్నారు.ఎన్నికల అనంతరం కొద్ది సమయం లోనే కొంత మంది ప్రకాశం జిల్లా టీడీపీ నాయకులు పొత్తు ధర్మాన్ని విస్మరించి జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రశ్నించడం ఎంతవరకు సబవని ఆయన టిడిపి నాయకులను ప్రశ్నించారు.ఒంగోలు నియోజక వర్గం లో కొంత మంది నాయకులు మాట్లాడుతూ వైసిపి నాయకులను జనసేన పార్టీ లో చేర్చుకొనే సమయంలో మమ్మలని సంప్రదించాలి అనే ఇంకిత జ్ఞానం లేదా అని ప్రశ్నించారు. ఒంగోలులోని టిడిపి నాయకులారా పొత్తు ధర్మాన్ని పాటించి పవన్ కళ్యాణ్ ను తప్పు పట్ట కూడదు అనే ఇంకిత జ్ఞానం మీకు వుందా అని మిమ్మలని మేము ప్రశ్నిస్తున్నామన్నారు.ఒంగోలు ఎంఎల్ఏ దగ్గర ఉండి మీ నాయకులతో మాట్లడించడం పద్ధతి కాదు,మీ నాయ కులను కంట్రోల్ చేయాలని మేము కోరుచున్నాము, జనసేన పార్టీ పొత్తును ఎవరు వ్యతిరేకించిన నా మనిషి కాదు అని చెప్పిన నాయకుడు మా పవన్ కళ్యాణ్ అని తెలిపారు,జిల్లాలో ఒక్క సీటు కూడా ఇవ్వక పోయినా టీడీపీ పార్టీ కోసం మేము పని చేశాము అనే విషయం మరవద్దు అని నర సింహారావు తెలిపారు. ఈ సమావేశంలో జనసేన బేస్తవారిపేట మండల పార్టీ అధ్యక్షులు మంతల మధుసూదన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటి అనూరాధ వాసుకి పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

**కావలి పెన్ పవర్ అక్టోబర్ 27**

కావలి ఏరియా హాస్పిటల్ నోడల్ ఆఫీసర్, కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ కర్నాటి రోహిత్ - డాక్టర్ కర్నాటి నాగభార్గవి దంపతుల కుమార్తె కర్నాటి అనూరాధ వాసుకి రెండవ పుట్టినరోజు సందర్భంగా పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు సంయుక్త సేవా సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కర్నాటి రోహిత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం సంయుక్త సేవా సంస్థ సభ్యులుగా చేరి పేదలకు సేవలు అందిస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే వాళ్ళ ఇంట్లో జరిగే ప్రతి శుభకార్యాన్ని పురస్కరించుకుని సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా నేడు తన కుమార్తె చిట్టితల్లి కర్నాటి అనురాధ వాసుకి రెండవ జన్మదినాన్ని బుడంగుంట గిరిజన కాలనీలోని పేదల మధ్య జరుపుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేడు సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతలు కర్నాటి రోహిత్ - డాక్టర్ కర్నాటి నాగ భార్గవి



దంపతుల కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. అలాగే ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న అనురాధ వాసుకీకి సంయుక్త సేవా సంస్థ ద్వారా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, చిన్నారికి ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఉన్నామని తెలిపారు.

## మహిళలకు దీపావళి కానుకగా.. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం

### టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 27**

మహిళా సంక్షేమమే ధ్యేయంగా దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిం దర్లు పథకానికి ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 31వ తేదీ నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 5 సంత కాలతో మేనిఫెస్టో హామీలను అమలు చేశామన్నారు. పింఛన్లు రూ.4 వేలకు పెంపు, అన్నా క్యాంటీన్లు, ల్యాండ్ టైటి లింగ్ యాక్ట్ రద్దు, డీఎస్సీ



నోటిఫికేషన్, స్కిల్ సెన్సెస్లో పాటు, ప్రస్తుతం సూపర్ సిక్స్ పథకాల అమలు మొదలు పట్టిందని చెప్పారు. ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. మేలు చేసే సంక్షేమ పథకాలు విషయం లో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈనెల 24 నుంచి బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల 31వ తేదీ నుండి గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్ధిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీ జమ అవుతుందన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడంలో ఇలాంటి పథకాలు దోహదం చేస్తాయని అన్నారు. అర్హత గల ఏ ఒక్క లబ్ధిదారునికి ఈ పథకం రాలేదనే విమర్శ రాకుండా కట్టుదిట్టంగా కార్యక్రమాన్ని అమలు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు.

# ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్ పై సెమినార్



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 27**

గిద్దలూరు పట్టణంలోని సాయి వోకేషనల్ కాలేజ్ నందు బి.సి ఎంప్లాయిస్ ఫెడరేషన్, బీసీ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్స్ పై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కుముఖ్య వక్తగా డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో బీసీ లకు ఉద్యోగాలల్లో , విద్యాపరమైన సీట్లు సాధించుటలో ఈడబ్ల్యూఎస్ కలిగించే నష్టాన్ని డాక్టర్ ఆలా వివరించారు. గిద్దలూరు పట్టణంలో బిందేశ్వర ప్రసాద్ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు . బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీ ఏర్పాటుకు తీర్మానించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మొర్రి పిచ్చయ్య, ఏ నాగరాజు, బి వెంకటేశ్వర్లు, ఎం. ప్రసాద్ గౌడ్, రంగవర ప్రసాద్, మార్కాపురం నుండి సుప్రీంకోర్టు లాయరు ఎస్ఎస్ఎన్ రాజు యాదవ్, బీసీ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు, నల్ల బోతుల శ్రీనివాసరావు, దేవేండ్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రమోషన్లలో బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్స్ ఇవ్వాలని, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని తీర్మానించారు.

## కరుణిగర్‌లను బీసీ జాబితాలో మార్చేందుకు నావంతు కృషిచేస్తా!

### శ్రీజ్యోతి రామలింగస్వామి ధ్యానమందిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



**పలమనేరు అక్టోబరు 27,(పెన్ పవర్)**

కరుణిగర్ సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని,అలాగే బీసీ జాబితాలోకి చేర్చాలన్న ప్రతిపాదనకు కూడా మద్దతు తెలుపుతానని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని బోరెడ్డిపల్లి కాలనీలో పలమనేరు కరుణిగర్ సంఘము ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీజ్యోతిరామలింగ స్వామి ధ్యానమందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మందిర ప్రారంభోత్సవము అనంతరం ఆయన మాట్లాడుతూ... కరుణిగర్ కులస్థులను బీసీలలో చేర్చాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డిమాండ్ నెరవేరేలా తనవంతు కృషి చేస్తానన్నారు. పలమ నేరులో ధ్యాన మందిరాన్ని ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కరుణిగర్ సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, సి.వి.కుమార్,సుధాకర్ పిళ్ళై, జయశంకర్, మురళీధర్,కిషోర్ కుమార్,జ్యోతిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో వృధ్ధులకు నిత్యవసరం సరుకులు పంపిణీ




**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 27**

కావలి పట్టణం వెంగళరావు నగర్ లోని డి ఆర్ విశ్వోదయ సేవాసమితి కార్యాలయంలో ఆదివారం డి.ఆర్ పేరు మీద 60 మంది నిరుపేద వృధ్ధులకు 60 వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు,రొక్కం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లం శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ డి.ఆర్ గొప్ప మానవతావాది అని,విద్యా ప్రదాత అని, వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమని అన్నారు. డి.ఆర్ మార్గంలో కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినయకుమార్ రెడ్డి, విద్యాధర కుమార్ రెడ్డిలకు అభినందనలు తెల్పారు.ఈ సేవా సమితి లోని వృద్ధులకు తన వంతు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్;దొడ్లవినయ్ కుమార్ రెడ్డ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి,సేవాసమితి సభ్యులు నల్లూరు రామకృష్ణ ,సతీష్ సింగ్, రంగనాయకులు,బాషా పాల్గొన్నారు.

## అల్లు వారి వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

**పెద్దదోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 27**

పట్టణంలోని బొగ్గరపు సత్యవతమ్మ కళ్యాణ మండపంలో అల్లు వారి వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారికి ఘన స్వాగతం పలికిన పెద్ద దోర్నాల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, వైఎస్ఆర్సిపి శ్రేణులు, అనంతరం అల్లు వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు అల్లు రామాంజనేయరెడ్డి, శిరీష లను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించిన యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, ఈ వివాహ వేడుకల్లో వైఎస్ఆర్సిపి నాయకులు, గంట వెంకటరమణారెడ్డి, గంట గురువారెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లీం యువకుల జనాజా మోసిన ఎమ్మెల్యే తాటిపర్తి

## ఇద్దరు యువకుల మరణంతో శోఖ సంద్రంలో బంధువులు






**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 27**

కనులు తెరిస్తే జననం కనులు మూస్తే మరణం రెప్పపాటే కదా జీవితం అన్నాడు కవి. అప్పటి వరకు స్నేహితులతో సరదాగా తిరిగినవారు, ఖుషిగా కబుర్లు చెప్పినవాళ్లు రెప్పపాటు కాలంలోనే కాలగతిలో కలిసి పోయారు. అమ్మానాన్నలకు విషాదాన్ని మిగిల్చారు.పట్టణంలో శనివారం రాత్రిజరిగిన రోడ్డు ప్రమాధంలో పట్టణానికి చెందిన షేక్ నూరుమహ్మద్ ,మొగల్ అఫ్రోజ్ బేగ్ లు సంఘటన స్థలంలోనే మృతిచెందారు. ఈ ఇద్దరు మిత్రుల మృతి చెందిన విషయం తెలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఖిన్నులయ్యారు. . ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని సంఘటన జరిగిన తీరుపై అడిగితెలుసుకున్నారు.కన్నీళ్ళ పర్వతమవుతున్నా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.సోమవారం మృతుల గృహాల వద్దకు చేరుకుని కుటుంభ సభ్యులను పరామార్శించి మసీధులో జరిగిన జనాజా నమాజులో పాల్గోని, ముస్లీం సోదరులతో కలిసి భుజం ఇచ్చి జనాజాను ఖబరస్థాన్ వరకు మోశారు. ఆ నలుగురిలో ఒకడిగా నాలుగడుగులు వేశారు.మంచి భవిష్యత్తు ఉన్న ఇద్దరు యువకులు ఇలా అకాల మరణం చెందడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేసారు.

**లెయ్యరా...మమ్మల్ని వదిలి వెళతావా**

పట్టణంలో అందరితో కలియ తిరుగుతు,స్నేహంగా మసలుకునే ఇద్దరు మిత్రులు,సంఘటన స్థలంలోనే మృతి చెందడం స్నేహితులను దుఃఖ సాగరంలో ముంచింది.సంఘటన స్థలానికి చేరుకున్న స్నేహితులు లేయ్యండిరా మమ్మల్ని ఎలా వెళతారురా అంటు రోదించడం చూపరుల కంట కన్నీరు పెట్టించిది. పట్టణంలో సోమవారం జరిగిన అంత్యక్రియలకు భారిగా మిత్రులు బందువులు చేరుకుని కన్నీటిపర్వంతంగా వీడ్కోలు పలికారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మానుగుంట



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 27**

ఉలవపాడు మండలంలోని భీమవరం గ్రామంలోని పులిచెర్ల వెంకటరెడ్డి కుమారుడు మధు శిరీష ల వివాహానికి హాజరైన మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు కలకాలం దాంపత్య జీవితం అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో చల్లగా ఉండాలని మహీధర్ రెడ్డి దీవించారు.

# అత్యంత ఘనంగా,అట్టహా సంగా ప్రారంభమైన రోటరీ యువజన వారోత్సవాలు

## ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన చెస్ పోటీలు




**చీరాల, అక్టోబర్ 27, పెన్ పవర్**

చీరాల రోటరీ కమ్యూ నిటీ హాలులో, రోటరీ యువజ న వారోత్సవాల చైర్మన్ వలివే టి మురళీ కృష్ణ ఆధ్వర్యంలో, రోటరీ యువజన వారోత్సవా లు, అత్యంత ఘనంగా, అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, ఇన్నర్ వీల్ క్లబ్ ల సంయుక్తఆధ్వర్యం లో, రోటరీ సామాజిక భవనం నందు, యువజన వారోత్సవా లలో భాగంగా, మొదటి రోజు చెస్ పోటీలలో, వివిధ పాఠశా లల నుండి, 70 మంది బాల, బాలికలు పాల్గొన్నారు. చెస్ అకాడమి బాపట్ల జిల్లా అధ్య క్షులు డా.ఏ. విజయ కుమార్ నిర్వహణలో, చెస్ పోటీలు అద్యంతం, ఆసక్తికరంగా సా గాయి. కార్యక్రమంలో చంద లూరి బాల వెంకటేశ్వరరావు, యువజన వారోత్స వాల చైర్మన్ వలివేటి మురళీకృష్ణ, పోలుదాసు రామకృష్ణ, గుర్రం రాఘవ రావు, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, డా.ఇస్తర్ల బాబూ రావు, డా.పి.శివాంజ నేయప్రసా ద్, జి.వై.ప్రసాద్, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన తప్పనిసరి

**పీసీపల్లి పెన్ పవర్ అక్టోబర్ 27**

సైబర్ నేరాల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై జి కోటయ్య అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని గుంటుపల్లి, శంఖరాపురం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు జరుగుతున్న తీరు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అదే విధంగా ఎవరైనా సైబర్ నేరానికి గుర్త్రైనట్లయితే వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు . అదేవిధంగా గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. అలాగే గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకూడదన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు . బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టరిపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించి, రాష్ట్రంలోనే నంబర్ వన్ గా చీరాలను నిలపాలి

## టిడిపి నాయకులకు, కార్య కర్తలకు పిలుపునిచ్చిన చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య



**చీరాల, అక్టోబర్ 27, పెన్ పవర్**

సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించి,రాష్ట్రంలోనే నంబర్ వన్ గా చీరాలను నిల పాలని, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య (ఎం.ఎం.కొండయ్య)పిలుపునిచ్చారు. చీరాల మండలం దే వాంగపురి పంచాయతీ పరిధి లో, అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ కల్యాణ మండపంలో, ప్రముఖ పారిశ్రామిక వేత్త, టిడిపి యువనేత సిద్ది వెంకట బుచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, టీడీపీ సభ్యత్వ నమోదు 20 24-26 కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండ య్య మాట్లాడుతూ, తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం, స్వర్గీ యఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ, ముఖ్యమంత్రి, పా ర్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువనేత,మంత్రి నారా లోకే ష్ సారథ్యంలో,కార్యకర్తల సం క్షేమమే లక్ష్యంగా, చేపట్టిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని, విజయవంతం చేయాల్సి న బాధ్యత మనందరిమీద ఉం దన్నారు. రాబోయే రోజుల్లో జె డ్పీటీసీలు, ఎంపీటీసీలు, నీటి సంఘాలు, సొసైటీ ఎన్నికల్లో పాల్గొనాలంటే, పార్టీ సభ్యత్వం తప్పనిసరిగా తీసుకోవాలన్నా రు. కార్యకర్తలు ప్రమాదవశా త్తూ మరణిస్తే, వారి కుటుంబా లకు అందించే భీమా పరిహారా న్ని రూ.2 లక్షల నుండి, రూ.5 లక్షలకు, పెంచడం జరిగిందని తెలిపారు. చీరాల నియోజక వర్గంలో 24 పంచాయతీలు, 33 వార్డ్స్ ఉన్నాయని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం, పార్టీ నుంచి 15%--%20 మంది క్రియాశీలక సభ్యులు వస్తారన్నారు. స్థానిక నాయ కులు, కార్యకర్తలు వారితో కలిసి, రాబోయే 45 రోజుల్లో, చీరాల నియోజక వర్గంలో, రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదు చేయించి, చీరాల ని యోజకవర్గాన్ని, రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా నిలపాలని పిలు పునిచ్చారు.మున్ముందు తెలు గుదేశంపార్టీని మరింత బలోపే తం చేసేందుకు, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, ఊరూ రా ఉద్యమంలా చేపట్టి, ప్రతి కుటుంబాన్ని,తెలుగుదేశం పా ర్టీకుటుంబంలో సభ్యుడిగా, చే ర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకు లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

## చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

**చీరాల, అక్టోబర్ 27,పెన్ పవర్**

అనారోగ్యంతో బాధప డుతూ, కార్పొరేట్ స్థాయిలో వై ద్యం పొందలేని బాధితులకు, ముఖ్యమంత్రి సహాయనిధి అం డగా నిలుస్తుందని,చీరాల శాస న సభ్యులు మద్దులూరి మాల కొండయ్య అన్నారు. చీరాల మండలంజాంద్రపేటలో, ప్రము ఖ పారిశ్రామికవేత్త, టిడిపి యువనేత సిద్ధి వెంకట బుచ్చే శ్వరరావు ఆధ్వర్యంలో, ఏర్పా టుచేసిన కార్యక్రమంలో, మం జూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను,ఎమ్మెల్యే కొండ య్య పంపిణీ చేశారు. చీరాల నియోజకవర్గం పేరాల వాసి చెంచుప్రసాద్ రు.1,06,609/- లు, పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన అల్లాది శివకుమారికి రు.1,88,478/- లు, రావూరిపే ట గ్రామానికి చెందిన మీనా కు మారికి రు.1,48,636/-లు, పు ల్లరి పాలెం గ్రామానికి చెందిన రామచంద్రరావు కి రు.62,572/- లు, సాల్మన్ సెంటర్ పంచాయతీకి చెందిన జయకృ ష్ణ కి రు.1,06,609/- లు, మొ త్తం కలిపి రూ.6,26,967/- ల ముఖ్యమంత్రి సహాయ నిధి చేయూత ను చెక్కుల రూపం లో, బాధితులకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా, కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మెరుగైన వైద్య నిమిత్తం, వివి ధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు, వారు చెల్లించిన నగదు రసీదులను,



ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే, విచారిం చిన అనంతరం క్షతగాత్రులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి, కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించ డంతోపాటు, మెరుగైన సమా జాన్ని అందించాలనే ఆలోచన విధానంతో, ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు పని చేస్తు న్నారని, సీఎం గా చంద్రబాబు సేవలు రాష్ట్రానికి ఎంతో ఉప యోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, చేయూత అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ శాంతిని కోరుకునే హిం దూధర్మం సనాతనమైనదని, భగవద్గీత గ్రంథం మానవాళికి మార్గదర్శి

## సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు




**చీరాల, అక్టోబర్ 27,పెన్ పవర్**

ప్రపంచ శాంతిని కోరు కునే హిందూధర్మం సనాతన మైనదని, భగవద్గీత గ్రంథం మానవాళికి మార్గదర్శి అని, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు అన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల,చీరాల సబ్ డివిజన్ ల గ్రామకన్వీనర్ల ఒక రోజు శిక్షణా తరగతులు, చీరాల శిశుమంది ర్ మీటింగ్ హాల్లో నిర్వహించా రు. తొలుత భారత మాతకు పూజ కార్యక్రమం నిర్వహించా రు. కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు మాట్లాడుతూ, హిందూ ధర్మం విశ్వజనీయమని, ప్రపం చ శాంతిని కోరుకునే హిందూ ధర్మం సనాతన మైనదని, భగ వద్గీత ప్రపంచంలో అత్యుమైన గ్రంథం, మానవాళికి మార్గదర్శి అని, రామాయణం మానవన డవడికను తెలియజేసి, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయ డానికి ఉపయోగపడుతుందని తెలిపారు.అలాంటి హిందూ ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత గ్రామ కన్వీనర్ల దే అన్నారు. ప్ర తి నెలా గ్రామ సమావేశాలు, సత్సంగము, పౌర్ణమి సామూ హిక హారతులు, వారం వారం భజన సంకీర్తనలు జరపాల న్నారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ కన్వీనర్ పంచుమర్తి శ్రీనివాసరావు, పెద్దలు గుంటి శ్రీనివాసరావు, జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయల క్ష్మి, మహిళా కన్వీనర్లు అమరా సూర్యకుమారి, శ్రీమన్నారాయ ణ, కొత్త గీతా లక్ష్మీ సులోచన, చీరాల సబ్ డివిజన్ ధర్మ ప్రచా రక్ దండుప్రోలు వెంకట్రావు, వివిధ మండలాల సమరసత సేవ ఫౌండేషన్ గ్రామ ధార్మిక సమితి కన్వీనర్లు పాల్గొన్నారు.

# వివాహాలకు హాజరైన ఇంటూరి






**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 27**

పట్టణానికి చెందిన గుత్తా మాల్యాద్రి కుమార్తె వివాహం అలా వారి కళ్యాణ మండపంలో జరగగా హాజరైన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని కొండముడునుపాలెం గ్రామానికి చెందిన కొండూరి వెంకటనరసింహం కుమారుడు వివాహానికి హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, సోమినేని కొండలరావు, వడ్లమూడి సురేష్ గుర్రం మాల్యాద్రి మాదాల మాల్యాద్రి తదితరులున్నారు.

# సభ్యత్వం రెన్యువల్ చేసుకున్న శివరాం దంపతులు







**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 27**

కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం ధర్మపత్ని సౌభాగ్య లు తన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రెన్యువల్ చేసుకున్నారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీకి పనిచేస్తానని అన్నారు.

# నూతన వదూవరులను అశ్వరధించిన మంత్రి స్వామి

**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 27**

పొన్నలూరు గ్రామంలోని మండవ బుల్లిబాబు, గడుపూడి కోటేశ్వరరావు కుమార్తె కుమారుడు హారతి శ్రీకాంత్ ల వివాహనికి రాష్ట్ర మంత్రి డోలా బాల విరాంజనేయ స్వామి కందుకూరులో వివాహ వేదికకు వచ్చి నూతన వదూవరులను ఆశ్విరధించారు.



# పండుగ వాతావరణంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ

### 50 వసంతాలు పూర్తిచేసుకున్న యూటీఎఫ్
### ఉత్తమ ఉపాధ్యాయులకు, రిటైర్డ్ కార్యకర్తలను ఘన సత్కారం
### ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక








**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 27**

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుడ్లూరు మండల శాఖ స్వర్ణోత్సవ మహాసభను జడ్పీహెచ్ఎస్ గుడ్లూరు నందు పండుగ వాతావరణంలో ఆదివారం జరిగినది. ఈ కార్యక్రమ ప్రారంభ సూచికగా జడ్పీహెచ్ఎస్ పీడీ జి.మాల్యాద్రి ఆధ్వర్యంలో యు.జ్యోతి కుమారితో జాతీయ జెండాను పిగిలి మనోహరంతో ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యమ గేయాన్ని ఆలపించారు. తదుపరి మండల మహాసభ పి.మనోహర్ అధ్యక్షతన ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతిశర్మ గౌరవ అధ్యక్షులుగా కిలారి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి ఎం.గోవర్ధన్, జడ్.పి.హెచ్.ఎస్ బసిరెడ్డిపాలెం ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు, జడ్.పి.హెచ్.ఎస్ మాచవరం ప్రధానోపాధ్యాయులు జి.మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జి.మధుసూదన్ రావు, ఏం.తిరుపతి స్వామి, రిటైర్డ్ నాయకులు ముప్పన మాల్యాద్రి మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ సంఘ వ్యవస్థాపకులుగా సుపరిచితులైన ఈ ప్రాంతీయులు అయిన దాచురి రామిరెడ్డి, మక్కెన కోటయ్య సేవలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత తరం నాయకులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా గత సంవత్సర కాలంగా మండల శాఖ పనితీరును అభినందిస్తూ కొన్ని సూచనలు చేసినారు. ఈ మహాసభ జీవో 117 రద్దు చేయడం, బదిలీలు నియామకాలు ప్రమోషన్లు కొరకు నిర్దిష్ట క్యాలెండర్ తో ప్రత్యేక చట్టం తీసుకురావడం, పాఠశాల నిర్వహణ గ్రాంట్లు మంజూరు చేయడం, బోధనేతర పనులు మరియు యాకుల భారం నుండి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించటం 12వ పిఆర్సి కమిటీని నియమించి ఐఆర్ ప్రకటించడం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలపై శ్వేత పత్రం ప్రకటించడం వంటి అంశాలపై తీర్మానములు ప్రవేశపెట్టి ఆమోదించటం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో జిల్లా మరియు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలను మరియు రిటైర్డ్ కార్యకర్తలను మండల శాఖ ఘనంగా సత్కరించింది. మధ్యాహ్నం సెక్షన్ నందు గత సంవత్సరకాల పని మరియు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టి ఆమోదించిన తదుపరి మహాసభ నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. గౌరవ అధ్యక్షులుగా పి.శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులుగా పి.మనోహరం, ప్రధాన కార్యదర్శిగా మక్కెన రమేష్ బాబు, సహాధ్యక్షులుగా వై.మాల్యాద్రి, ఎస్.ప్రసన్నకుమారి, కోశాధికారిగా ఆర్.సుధాకర్ రావులు ఎన్నికైనారు. తదుపరి ఎన్నికల అధికారి నూతన కమిటీతో ప్రమాణస్వీకారం

## మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు

**యస్సై పి.చౌడయ్య**



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 27**

యువకులు ద్వి చక్రవాహనాలను అతి వేగంగా నడుపుతు ప్రాణాలు కోల్పోతు,క్షతగాత్రులుగా మారుతున్నారని,మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని యస్సై పి,చౌడయ్య అన్నారు.ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై పి చౌడయ్య తల్లిదండ్రులకు హెచ్చరించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు. అలాగే యువత ఎవరైనా భారీ సౌండ్ చేస్తూ, స్టంట్ చేస్తూ వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అతివేగం, బైక్ సైలెన్సర్ తీసి నడపడం వంటివి చేసిన ,ఒక వాహనంపై ముగ్గురు ప్రయాణించిన కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రతి ఒక్కరు హెల్మేట్ తప్పని సరిగా దరించాలని తెలిపారు.

## పొదిలిలో ఘనంగా సురేష్ జన్మదిన వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 27**

మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, 9వ వార్డు కన్వీనర్ వీరిశెట్టి సురేష్ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు పొదిలి లో ఘనంగా జరిగాయి పట్టణంలోని జూనియర్ కళాశాల రోడ్డులో గల సురేష్ షాప్ దగ్గర స్నేహితుల మధ్యలో ఆయన తన జన్మదిన వేడుకలను జరుపు కున్నారు ఈ సందర్భంగా ఆయన స్నేహితులతో పాటు పలువురు నాయ కులు కూడా పాల్గొని అందరిని చిరునవ్వుతో పలకరిస్తూ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్న సురేష్ భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొదిలిలో అట్టహాసంగా తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 27**

పొదిలిలో ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు పండుగ వాతావరణం లో నిర్వహించారు మొట్టమొదట పట్టణంలోని పడమటి పాలెం సెంటర్ లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు దేశం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లిం వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు అందువల్ల తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో అధిక శాతం ముస్లింలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, షేక్ రసూల్, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఫ్యామిలీ రెస్టారెంట్లు ప్రారంభోత్సవ పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 27**

పట్టణములోని 565 హైవే డి వి మనోహర్ జంక్షన్ వద్ద ఆదివారం రాయల్ ఫ్యామిలీ ప్రారంభోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇబ్బంది కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ,అమీర్జాన్, ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, ఖజా రహమతుల్లా,మెంటా నరసింహారావు, సోమిశెట్టి లక్ష్మీ నారాయణ, రాయల్ ఫాస్ట్ ఫుడ్ అధినేత ,టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే






**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 27**

కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణానికి చెందిన ఓలేటి వెంకట శ్రీనివాస్ కుమార్ - వెంకట ఉషారాణి దంపతుల కుమారుడు హయాన్స్ జన్మదిన వేడుకలు పట్టణంలోని లేక్వ్యూ హోటల్ లో జరిగాయి ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే ముసునూరు లోని జిర్రా కొండారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బడుగు వెంకయ్య - కల్పన దంపతుల కుమారుడు జాలారావు వివాహం శనివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా ఎమ్మెల్యే ఆదివారం చలంచర్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ టెంకాయ చెట్ల పాలెం గ్రామానికి చెందిన ప్రళయకావేరి రాములు - గోవిందమ్మ దంపతుల కుమారుడు శ్రీను వివాహం కావలి పట్టణంలోని గొట్టిపాటి చిన సుబ్బానాయుడు కళ్యాణమండపంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వాల్మీకి కులస్తునిపై అగ్రకుల పెత్తందారు దాడి ?

## దాడి జరిగి మూడురోజులైనా విచారణ ఎక్కడ ?

## న్యాయం చేయకపోతే నిరవధికదీక్ష !

**పలమనేరు అక్టోబరు 27,(పెన్ పవర్)**

వాల్మీకి కులస్తునిపై అగ్రకుల పెత్తందారుడు దాడి చేసి మూడురోజులు అవుతున్నా ఇంతవరకూ ఇరుపక్షాల వ్యక్తులను పోలీసు అధికారులు పిలిచి విచారణ చేయకపోవడం విచారకరమని,ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిరవధిక దీక్షకు సైతం దిగుతామని పెద్దపంజాని మండలపరిధిలోని ముదరంపల్లె గ్రామానికి చెందిన భాదితుడు సుబ్రహ్మణ్యం (మణి) అన్నారు. ఈమేరకు ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ..తమ గ్రామంనందు రోడ్డుపై ఇసుక ట్రాక్టరును అడ్డంగా ఉంచిన వ్యక్తితో అదే గ్రామానికి చెందిన వేమారెడ్డి మాట్లాడుతుండగా.. తనపిల్లల పాఠశాల బస్సుకు సమయం మించిపోతోందని ప్రక్కన భూమిలో ద్విచక్రవాహనం నడుపుకొని వెళ్లగా నన్ను ఆకారణంగా వేమారెడ్డి కులం పేరుతో దుర్భాశలాడుతూ దాడి చేసాడన్నారు. మనసులో ఏదో కక్ష్య పెట్టుకొని తమపై భౌతిక దాడులు చేసి రక్తగాయాలు చేశాడని భాదితుడు సుబ్రహ్మణ్యం(మణి) ఆరోపించారు. ఈ సంఘటనపై మూడురోజుల క్రితమే పెద్దపంజాని పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు ఇంతవరకూ విచారణకు చేసి చర్యలు తీసుకోలేదని భాదితుడు అన్నారు.



ఈసందర్భంగా భాదితునికి మద్దతుగా శనివారం మండల కేంద్రము నందున్న వాల్మీకిమహర్షి విగ్రహానికి పలువురు వాల్మీకి కులస్తులు పూలమాలలు వేసి,అనంతరం ర్యాలీగా వచ్చి పోలీసులకు మరోసారి పిర్యాదు చేసారు. వాల్మీకికులస్తులపై అనవసరంగా చేయి వేస్తే మావాల్మీకి సోదరులు రాష్ట్రంలోని 60లక్షల మంది ఏకమై ముందుకు కాదులుతామని వాల్మీకి సంఘ సభ్యులు హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు ఇరుపక్షాల వ్యక్తులను పిలిచి విచారణ జరిపించాలని సూచించారు.

# వృధాగా పోతున్న నీరు అరికట్టలేని అధికారులు



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 27**

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కోటగడ్డ వీధి అనుష స్కూల్ దగ్గర పైప్ లైన్ లీకేజీ అయ్యి నీరు వృధాగా పోతున్నా నగరపంచాయతీ అధికారులు నీటి వృధాను అరికట్టలేకపోతున్నారు. పట్టణంలో పలుచోట్ల పైపులైన్లు లీక్ అవుతున్నాయి 'వాటిని మరమ్మత్తులు చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి నీటిసరఫరా కోసం లక్షలు ఖర్చుచేసే నగరపంచాయతీ అధికారులు. గిద్దలూరులో గత కొన్ని సంవత్సరాలుగా నీటి కోసం ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు . నగర పంచాయతీలో నీటి ట్యాంకర్ల కోసం లక్షలు ఖర్చు చెపుతుంటారు కానీ పీపుల్లో వృధాగాపోతున్న నీటిని అరికట్టలేకపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు అసలే గిద్దలూరు పట్టణం లో నీటి ఎద్దడి .పలుకాలనీల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు పలు ప్రాంతాల్లో పైపు లైన్లు మురికి కాలువల గుండా వెళ్తుండటం పైపులు పగిలి లీకేజి అవుతూ కొళాయిల్లో మురికినీరు కూడా వస్తుందిఅని ప్రజాలువాపోతున్నారు పీపులైన్లను మరమ్మత్తులు చేసి వృధాగా పోతున్న నీటిని అధికారులు అరికట్టలేరా.?ఈ విధంగా నీటి వృధాలను చూసి ఆప్రాంత ప్రజలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్య ప్రయత్నం

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 27**

గిద్దలూరు పట్టణం లోని నల్లబండ బజార్ లో ఓబులేసు అనే 29 సంవత్సరాల యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు వెంటనే ఇరుగుపొరుగు వారు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం వైద్య శాలలో చికిత్స పొందుతున్నాడు. ఆత్మ హత్యకు గలా కారణాలు తెలియాల్సి ఉంది..

## పరిసరాలను పరిశుభ్రతే ముఖ్యం



**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 27**

పరిసరాలను పరిశుభ్రతే ముఖ్యమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు బారినుండి రక్షించుకోవచ్చునని సర్పంచ్ ఇరపని సతీష్ అన్నారు. చుండి గ్రామ పంచాయతీ పరిధిలోని చుండి, కాకర్ల పాలెం గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యాధులు బారినుండి రక్షించుకోవడానికి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రజలకు సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దోమల బెడద ఎక్కువగా ఉందని వాటి నుంచి రక్షించుకోవడానికి రాత్రి వేళల్లో దోమ తెరలు వాడుకోవాలని తెలిపారు. గ్రామంలో ఎవరైనా జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ని సంప్రదించాలన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నారాయణస్వామి వైభవంగా మహానివేదన





**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 27**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం అభిషేకోత్సవం మహానివేదన ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నారాయణస్వామి మూల విగ్రహ మూర్తికి అభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించినారు . అనంతరం చుట్టూ నైవేద్యంతో ప్రదక్షణలో చేసి పొంగలిని స్వామివారికి నైవేద్యంతో సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కొమ్మినేని వెంకట్రావు, గిరి రాజ్ నరసింహబాబు, టిడిపి నాయకులు పండిటి హరీష్, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రూ.4,200కోట్ల అభివృద్ధిని అడ్డుకున్న

# హీన చరిత్ర అవినీతి మంత్రిది

### పురుషోత్తపట్నంలో తితిదే కల్యాణ మండపానికి ఎంపీ లావు, ప్రత్తిపాటి శంకుస్థాపన: ప్రత్తిపాటి







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 27**

నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో శ్రమపడి గతంలో రూ.4,200కోట్లతో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకున్న హీనచరిత్ర అవినీతిమంత్రిదని ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చిలకలూరిపేటను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలి అని మొదలు పెట్టిన పనులు అయిదేళ్లు ఎక్కడికక్కడ ఆగిపోవడం ఎంతో ఆవేదన కలిగించిందన్నారు. ఆదివారం చిలకలూరిపేట పురుషోత్తపట్నంలో తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) కల్యాణ మండపానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దాతల సహకారంతో 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.50 కోట్ల నిధులతో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి అవినీతి మంత్రి గడిచిన అయిదేళ్లుగా ప్రజల సమస్యలు గాలికొదిలేశారని, తెచ్చిన అభివృద్ధి పనులను ఒక్కటి కూడా ముందుకు తీసుకెళ్లలేకపోయారన్నారు. దానివల్ల చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు చాలా నష్టపోయారన్నారు. నాటి ఎంపీగా కూడా లావు శ్రీకృష్ణదేవరాయలు పను చేస్తామంటే అధికారదాహం, అధికారమదం, పెద్దల సహకారంతో చేయనీయకుండా అన్ని రకాలుగా అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ఆర్నెళ్ల ముందే ఇక్కడి నుంచి పారిపోయిన ఆమె అవినీతి, పనులు సాగనీయని తీరు కారణంగా కొంతమంది ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారన్నారు. అందుకు ఆ అవినీతి మంత్రి పాత్రకు సంబంధించి తన వద్ద అనేక సాక్ష్యాలు ఉన్నాయన్నారు. ఏదీ ఏమైనా ఈ కల్యాణ మండపం మంజూరులో ఎంపీ లావు పాలుపంచుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఆనాడు వేణుగోపాల స్వామి గుడికి రూ.కోటి 30 లక్షలు తీసుకొచ్చానని వెల్లడించారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, తాను తప్పకుండా ఆ పనిని కూడా పూర్తి చేస్తామన్నారు. పనిచేసే వారిని ప్రజలు ఏ విధంగా ఆదరిస్తారో మొన్నటి ఎన్నికల్లో పురుషోత్తపట్నం ఇచ్చిన తీర్పే నిదర్శనమన్నారు. ఒకసారి బంధుత్వం చూశారు గానీ రెండోసారి ఈ బంధుత్వం మాకు అవసరం లేదని సరైన గుణపాఠం చెప్పారని, అదంతా పురుషోత్తపట్నం ప్రజల గొప్పతనమన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి . పురుషోత్తపట్నం అంటే మొదట్నుంచీ తనకు ప్రత్యేక అభిమానం ఉందన్న ఆయన తితిదే కల్యాణ మండపం త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎంపీ లావు, తాను పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. చిలకలూరిపేటలో ఏ శుభకార్యం జరిగినా ఈ కల్యాణ మండపానికే తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే!

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 27**

మద్యం సేవించి వాహనాలు నడిపితే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు ఆదివారం సాయంత్రం ఆయన పొదిలి పట్టణంలోని విశ్వనాధపురం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను విధిగా ఉంచుకోవాలన్నారు అలా కాకుండా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు వాహనాల తనిఖీలు నిర్వహించిన సీఐ వెంకటేశ్వర్లు రోడ్డు నియమనిబంధనలకు వ్యతిరేకంగా తిరుగుతున్న వాహనాల పై కేసులు నమోదు చేశారు అలాగే వాహనదారులకు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సిఐ వెంకటేశ్వర్లు సూచించారు అంతేగాక రోడ్డు నియమ నిబంధనలను సక్రమంగా పాటిస్తూ, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు వాహనదారులు ప్రయాణించేటప్పుడు తమపై కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు వాహనదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉసురుపోసుకున్న

# వైసీపీ ప్రభుత్వం...!

### ఫీజు రీయింబర్స్ నిలిపివేయడంతో విద్యార్థుల అవస్థలు

### విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 27:**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వైసీపీ అధినేత జగన్, చివరకు విద్యార్థులను సైతం దారుణంగా మోసం చేశారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి ద్వజమెత్తారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులకు నేడు పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని , గత పాలకులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యకు దూరమయ్యే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు సీఎం స్థానంలో ఉన్న జగన్ 'నేను మీకు మేనమామను, తండ్రి తర్వాత తండ్రి స్థానంలో ఉన్నాను. మీకు ఏ ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత నాది..' అని పదేపదే ఊకదంపుడు మాటలు చెప్పారని గుర్తు చేశారు. ఐదేళ్లలో విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన రుసుములు పూర్తిస్థాయిలో చెల్లించలేదన్నారు. . బకాయిలు పేరుకుపోవడంతో కళాశాల యాజమాన్యాలు ప్రస్తుతం విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నాయని, ఈ సమస్యపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడించారు.

**విద్యార్థులకు కూటమి ప్రభుత్వం బాసట...**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, డిప్లమో, ఐటీఐ, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తిపరమైన కోర్సులు చదువుకున్న వారికి వందశాతం రుసుము ప్రభుత్వమే చెల్లిస్తుందని అప్పటి ముఖ్యమంత్రి జగన్ మాటలు విన్న తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులు తప్పలేదన్నారు. 2019లో ఈ పథకాలు ప్రారంభించినప్పుడు ఏ కళాశాలలో పీజీ కోర్సు చేసినా వర్తిస్తాయని ప్రకటించి తర్వాత కేవలం ప్రభుత్వ కళాశాలలకే పరిమితం చేశారని గుర్తు చేశారు. కళాశాలల యాజమాన్యాల ఒత్తిడితో అప్పులు చేసి పూర్తి రుసుములు చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఈబీసీ, కాపు, ఎస్టీ, ముస్లిం, క్రైస్తవ విద్యార్థులకు ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సుల్లో 75 శాతం హాజరు, కళాశాల, కోర్సు ఆధారంగా రుసుమును ఏడాదికి నాలుగు విడతల్లో చెల్లించాల్సింది ఉండగా, . 2019-20లో ఏకమొత్తంలో ఇచ్చి.. ఆ తర్వాత నాలుగు విడతల్లో విడుదల చేస్తామని తెలిపారు. 2020-21లో మూడు విడతలు విడుదల చేశారని, 2021-22, 22-23, 2023-24లో ఊసే లేదన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని బాలాజి చెప్పారు. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని వెల్లడించారు.

## ప్రజలందరూ ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలి...

### దుకాణదారులు నిబంధనలు పాటించాలి -మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 27**

ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా.. అన్ని జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను పట్టణ ప్రజలందరూ ఆనందంగా, ఆహ్లాదకరంగా జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు ఆకాంక్షించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ దీపావళి బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకొనే వారు తప్పని లైసెన్సులు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. నిర్ధేశించిన ప్రదేశంలోనే దుకాణదారులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. షాపులు ఏర్పాటు చేసిన ప్రాంతంలో షాపుకు షాపుకు మధ్య దూరం పాటించాలని, ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహించకూడదని హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు.

ఇదే విషయంపై జిల్లా కలెక్టర్‌తో సహా అన్ని శాఖల అధికారులు సమావేశం నిర్వహించి నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారని వివరించారు. ధ్వని కాలుష్య నియంత్రణకు ప్రజలు కృషి చేయాలని, తగన భద్రతా చర్యలు తీసుకుంటూ సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.



## నిత్య అన్నదానం ప్రారంభం



**వేటపాలెం ,పెన్ పవర్,అక్టోబర్ 27:**

వేటపాలెం మండలం పందిల్ల పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప భక్తులకు మాలధారులకు ఈ నిత్య అన్నదాన కార్యక్రమం డిసెంబర్ 2 వరకు నిర్వహించబడును. ఈ సందర్భంగా శ్రీ మణికంఠ సేవా సమితి వారు మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులు మాలధారులు మధ్యాహ్నం సద్ది కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కొరినారు. అలానే నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు వారి సహాయ సహకారాలు అందించాలని ప్రార్ధించారు.

## సంక్రాంతి నాటికి పల్లెసీమలన్నింటికీ కొత్తకళ

### ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

### అప్పాపురంలో అభివృద్ధి పనులకు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రత్తిపాటి శంకుస్థాపన





చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 27:

కూటమి ప్రభుత్వం ఇటీవలే పల్లెపండుగ వారోత్సవాలతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించుకున్న అభివృద్ధి పనులతో గ్రామాలన్నీ కొత్తకళ సంతరించుకోవడం ఖాయమన్నారు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సిమెంట్, తారు రోడ్లు, కాలువలు, పాఠశాలలు, ప్రహరీగోడలు, ఊటకుంటలు, ఇంకుడుగుంతలు, గోకులాలు సహా 30వేల పనులు పండగ నాటి కి పూర్తి కానున్నాయని తెలిపారు. ఆదివారం నాదెండ్ల మండలం అప్పాపురంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.15 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులన్నీ నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి స్పష్ట మైన ఆదేశాలు ఉన్నాయన్నారు. నిధులు పరంగా, ప్రభుత్వ పరంగా ఎలాంటి అవాంతరాలు ఉండవని, అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యతలో మాత్రం రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలి అని సూచించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల రూపంలో ప్రతి పల్లెలో కూటమి ప్రభుత్వం కృషి స్పష్టంగా కనిపించబోతుందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## బాణసంచా విక్రయాలకు పోలీసుశాఖ అనుమతి తప్పనిసరి

దీపావళి సందర్భంగా బాణాసంచా నిర్వాహకులతో మాట్లాడుతున్న త్రిపురాంతకం ఎస్ఐ శివ బసవ రాజు



**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 27**

దీపావళి పండుగ నేపథ్యంలో మండలంలో బాణసంచా దుకాణాల నిర్వాహ కులు పోలీసు శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్సై శివ బసవ రాజు స్పష్టం చేశారు.బాణసంచా తయారీదారులు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే దుకాణాలు ఏర్పాటుచేసుకుని విక్రయించాలని తెలిపారు.ప్రతి దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధ - కాలు, రెండు బక్కెట్లు పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో..





● పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమంను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**అనకాపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 27** : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమంను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ప్రారంభించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, పోలీసుల విధినిర్వహణలో వాడే ఆయుధాల మరియు ఇతర పరికరాలు గూర్చి విద్యార్దులు తెలుసుకోవడం ఎంతో అవసరమన్న జిల్లా ఎస్పీ అన్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో పోలీసు అమర వీరుల వారోత్సవాల సంధర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమంను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీసుల విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలు వివిధ పరికరాలను విద్యార్థులు, ప్రజలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే అత్యాధునిక ఆయుధాలు, వివిధ పరికరాలు, కమ్యూనికేషన్ వినియోగం, బాంబు డిస్పోజల్ పరికరాలు తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించడం మరియు విద్యార్థులు పోలీసుల విధినిర్వహణలో వారి కష్టాన్ని, శ్రమని అర్థం చేసుకొని వారి నుండి స్ఫూర్తిని పొంది, భవిష్యత్తులో పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి, పోలీసు శాఖ ప్రజల సేవకై ఉన్నదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పోలీసు విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో సమాజ భద్రత, దేశ రక్షణకు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలైన వ్యాసరచన, వక్తృత్వ పరీక్ష పోటీలను విద్యార్థులకు నిర్వహించడం తోపాటు, అమరులైన పోలీసు కుటుంబాలను పరామర్శించడం మరియు బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఓపెన్ హౌస్ లో బాంబు డిస్పోజబుల్ టీం, కమ్యూనికేషన్స్, ఆయుధాల %-% విడి భాగాల సమాచారం గూర్చి (ఎకె-47, పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, మల్టీ గ్యాస్ గన్ లాంచర్, గ్రేనేడ్ తదితర ఆయుధాలు), మాబ్ ని కంట్రోల్ చేసే వజ్రా వాహనం, రైట్ గేర్ ఎక్విప్మెంట్ ను ప్రదర్శించారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు విద్యార్దులకు అవగాహన కల్పించారు. నైట్ విజన్, సాటిలైట్ ఫోన్, స్కానర్, వి.హెచ్.ఎఫ్ సెట్, రోబో డ్రెస్ ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పోజల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్, డిఫ్యూజ్ అండ్ సేఫ్టీ ఎక్విప్మెంట్, బాంబ్ సూట్, టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ రోజు జీవీఎంసీ గర్ల్స్ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్, ఆదిత్య డిగ్రీ కాలేజ్, చైతన్య జూనియర్ కాలేజ్, వివేకానంద డిగ్రీ కాలేజ్ కసింకోట, సెయింట్ జోన్స్ కాలేజ్ కసింకోట, ఆర్.జి.ఆర్.పి పాలిటెక్నిక్ కాలేజ్ కసింకోట విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఇనస్పెక్టర్లు బాల సూర్యారావు, మన్మధరావు, రామకృష్ణారావు, సంజీవరావు, అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ విజయ్ కుమార్, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, కసింకోట ఎస్.హెచ్.ఓ స్వామి నాయుడు, ఎస్సైలు ఈశ్వరరావు, ఆదినారాయణ ఇతర అధికారులు, సిబ్బంది మరియు స్కూల్, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ మౌళి స్ఫూర్తితోనే పాన్ ఇండియా సినిమా






నభూతో నభవిష్యతి అనేలా వుండే సినిమా కంగువ హీరో సూర్య

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ,విశాఖపట్నం అక్టోబర్ 27:**కంగువా సినిమా యూనిట్ ఆదివారం విశాఖలో సందడి చేసింది. వైజాగ్ కాంగువా మీట్ పేరిట విశాఖలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్, కే వీ ఎన్ ప్రొడక్షన్స్, పెన్ స్టూడియోస్ బ్యానర్లు సంయు క్తంగా కంగువ సినిమా నిర్మించారు.సూర్య హీరో గా దిశా పటాని హీరోయిన్ గా శివ దర్శకత్వం లో నిర్మాతలుగా వంశీ, ప్రమోద్,కె.ఈ. జ్ఞానవేల్ రాజాలి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న చిత్రం కంగువాలి చిత్ర ప్రమోషన్ లో భాగంగా ఆదివా రం హోటల్ నోవాటల్లో మీడియా సమావేశం నిర్వహించారు.హీరో సూర్య,నిర్మాత కె.ఈ. జ్ఞానవేల్ రాజా, నటుడు అవినాష్,పాల్గొన్నారు.

హీరో సూర్య మాట్లాడుతూ, ఈ సినిమా నవంబ ర్ 14 న విడుదల అవుతుంద న్నారు. దేవి శ్రీ ప్రసాద్ వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసించారు. విశాఖ అంటే తనకు ఎంతో ప్రేమ అని సంతొషం వ్యక్తం చేశారు. తాను 2015లో సింగం - 3 సినిమా షూటింగ్ కోసం విశాఖలో బీచ్, రైల్వే స్టేషన్ లో షూటింగ్ చేశాం అన్నారు. 1985 లోకూడా సింధు భైరవి సినిమా కోసం కూడా విశాఖ వచ్చాను అని గుర్తు చేసుకున్నారు. తల్లిదండ్రులు కూడా విశాఖ వచ్చారు. విశాఖ గురించి గొప్పగా చెప్పే వారు. ఎన్నో మధుర స్మృతులు వున్నాయి. తన పేరు శరవణ తరువాతి కాలంలో సూర్య గా మారింది అన్నారు. 2012లో వచ్చిన బాహు బలీ సినిమా దక్షిణాది నుంచి పాన్ ఇండియా సినిమాలకు శ్రీ కారం చుట్టింది. తెలుగులో శౌర్యం సినిమా తీసిన దర్శకుడు శివ కగువ సినిమా ఎంతో గొప్పగా తీశారు అని పేర్కొన్నారు. హీరో నాగా ర్జున కూడా ఈ సినిమా ను మెచ్చుకు న్నారు అని గుర్తు చేశారు.700 ఏళ్ల క్రితం జరిగిన కథ నడుస్తుంది. మని పవర్ కోసం పోరాటం జరుగు తుంది. అవినాష్ తండ్రి పాత్రల్లో నటించారు. 3 వేల మంది అంకిత భావంతో పని చేసారు.

రాత్రి పూట చీకట్లో షూటింగ్ చేశాం. బాబీ డియోల్ విలన్ పాత్రలో వొదిగిపోయారు అని ప్రశంసించారు. చిన్న నాటి నుండి కమల్ హాసన్ తన అభిమాన హీరో అన్నారు. 170 రోజులు షూటింగ్ లో పాల్గొన్నాను. డ్యాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ తో తొలిసారిగా పని చేయడం సంతోషం గా వుంది. విజయం చిహ్నాలు చేతి భుజం మీద వుంటాయి అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నిర్మాత కె.ఈ. జ్ఞా న వేల్ మాట్లాడు తూ, వెయ్యి ఏళ్ల క్రితం ఐదు తెగల మధ్య జరిగిన పోరాటం నేపథ్య వుంటుంది. ఆంధ్రా ప్రేక్షకుల మీద నమ్మకం తోనే రూ.2 వేల కోట్లు వసూలు చేయడం ఖాయం అని ప్రకటించాను అన్నారు. ఇది మా టీమ్ డ్రీమ్. ఇటువంటి సినిమాలు తీయడానికి స్ఫూర్తి విజనరి డైరెక్టర్ రాజ మౌళి అని తెలిపారు. తెలుగు లో కూడా మంచి హైప్ వుంది. డిల్లి, ముంబాయి, చెన్నై, హైదరా బాదు ప్రాంతాల్లో ప్రమోషన్ వర్క్ చేశాం. 1200 ఏళ్ల క్రితం జరిగిన కథ తంగ లాన్ , 700 ఏళ్ల క్రితం జరిగిన కథ కంగువ అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.నటుడు అవినాష్ మాట్లాడుతూ, సూర్య తో కలిసి నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. నిర్మాత అభిరుచి గల నిర్మాత అని మరోసారి నిరూపించుకున్నారు. షూటింగ్ లో వాతావరణం మార్పులు వుండేవి. నటులు అందరూ స్వంత సినిమాగా భావించి పని చేసారు అని కొనియాడారు .

# మండల కేంద్రంలో ఎంపీపీ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం




కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నేతలు

**గూడెం కొత్త వీధి పెన్ పవర్ అక్టోబర్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో సుమారు 200 మీటర్ల సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ఆసుపత్రి నుండి వెలుగు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయం మీదుగా నీటిపారుదల శాఖ కార్యాలయం, కళ్యాణ మండపం, తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వ కార్యాలయాలను కలుపుతూ సుమారు 200 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రిమేలా రాజేశ్వరి, ఎంపీటీసీ రాజులమ్మ, ఉప సర్పంచ్ రాంబాబు, జనసేన పార్టీ నాయకులు గొర్లె వీర వెంకట్, నాదేలి సత్యారావు, గడుతూరి పరమేశ్వరరావు, బిజెపి నాయకులు రీమిల పాల్, వైసిపి నాయకులు మస్జీద్, కృప, కో ఆప్షన్ దావుద్ పాల్గొన్నారు.

# పెతకంశెట్టి అప్పలనరసింహ విగ్రహానికి పూలమాలవేసి ..

● నివాళులర్పించిన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 27 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు క్రీ"శే పెతకంశెట్టి అప్పలనరసింహం విగ్రహానికి కేంద్ర పౌర విమానయాశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దీనితోపాటు ఎమ్మెల్యే గణబాబు ఉన్నారు.రి

# దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం ప్రారంభించడం అభినందనీయం

టిడిపి తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు.



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 27:**రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీపావళి కానుకగా రాష్ట్రంలో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి గ్యాస్ కనెక్షన్ దీపం పథకం ఉన్నటువంటి కుటుంబాలకు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుందనీ తెదేపా మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు అన్నారు. దీపావళి నుండి ఈ పథకాన్ని ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు.గ్యాస్ కనెక్షన్ ఉన్నటువంటి వినియోగదారులు జీ.కే వీధిలో ఉన్నటువంటి గ్యాస్ కార్యాలయానికి దగ్గరకు వెళ్లి ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని,గ్యాస్ బుకింగ్లు చేసుకోవాలని సూచించారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

● విద్యార్థులకు పోలీస్ శాఖ పై అవగాహన కార్యక్రమం





**గూడెం కొత్త వీధి పెన్ పవర్ అక్టోబర్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పోలీస్స్టేషన్లో 21వ తేదీన పోలీస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అప్పలసూరి ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఏపీ ఆర్ కాలేజ్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించారు. పోలీస్ శాఖలో వాడే ఆయుధాలను విద్యార్థులకు చూపించి వాటిని ఎలా ఉపయోగించాలో వివరించారు. అలాగే పోలీస్ శాఖ యొక్క ఔనత్యాన్ని విద్యార్థులకు వివరించారు. పోలీసుల విధి నిర్వహణలో వారి కష్టాన్ని శ్రమని అర్థం చేసుకొని వారి నుండి స్ఫూర్తిని పొంది భవిష్యత్తులో పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోలీస్ శాఖ ప్రజల సేవకై ఉన్నదనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. పోలీస్ విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో సామాజిక భద్రత, దేశ రక్షణకు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, నిర్వహించటం జరిగింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# రూ. 28 కోట్లతో కే.జీ.హెచ్.క్యాన్సర్ విభాగం ఆధునీకరణ.








- అక్కచెల్లెళ్ల కోసం త్వరలో రొమ్ము క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తాం
- రొమ్ము క్యాన్సర్ లక్షణాల బ్రోచర్ ఆవిష్కరించిన
- కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం అక్టోబర్ 27.** కింగ్ జార్జి ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య చికిత్సను అందజేస్తున్నామని ఇందులో భాగంగా క్యాన్సర్ విభాగాన్ని ఆధునీకరించినట్లు కేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు.ఆదివారం 30వ వార్డు సాలిపేట కమ్యూనిటీ హాల్లో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన రొమ్ము క్యాన్సర్ అవగాహన శిబిరాన్నిఉద్దేశించి డాక్టర్ శివానంద్ మాట్లాడారు. కేజీహెచ్ లోని క్యాన్సర్ విభాగంలో 28 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సాంకేతిక పరికరాలు సి. టి సిములెటర్ మరియు బ్రాఖీ థెరపీ,లినాక్ మెషిన్లను సమకూర్చుకోగలిగినట్లు చెప్పారు. దీని సాయంతో క్యాన్సర్ వ్యాధికి మెరుగైన చికిత్సను అందజేస్తున్నామని ఐదు నుండి పది లక్షల రూపాయలు ఖర్చు కాగల వైద్యంకు ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందజేస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రొమ్ము క్యాన్సర్ను మొదటి లేదా రెండో దశలో గుర్తించినట్లయితే వ్యాధి పూర్తిగా నయం కానుం దని చెప్పారు చైతన్య స్రవంతి వాలంటీర్లు పాఠ శాలల్లో అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేసి రొమ్ము క్యాన్సర్ పై పిల్లలకి చైతన్యం కల్పించా లని కోరారు.రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సంద ర్భంలో నొప్పి ఉన్నా లేకపోయినా మెమోగ్రామ్ పరీక్ష చేయించుకున్నట్లైతే వ్యాధి నిర్ధారణ కానుందని తెలిపారు. అక్కచెల్లెళ్ల కోసం త్వర లో రొమ్ము క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని దీన్ని మహిళలు వినియోగిం . చు.కోవాలని కోరారు. కే.జీ.హెచ్.క్యాన్సర్ విభాగం హెడ్ డాక్టర్ పాండురంగ కుమారి మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు విరివిగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధిని నిర్ధారిస్తున్నామని క్యాన్సర్ నాలుగు స్టేజిల్లో ఉంటుందని మొదటి రెండు దశల్లో వ్యాధిని గుర్తిస్తే నయం అవుతుందన్నారు. మహిళలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో పరీక్షలు చేయిం చుకోవాలని కోరారు. చైతన్య స్రవంతి సేవా సంస్థ అధ్యక్షులుడాక్టర్ షరీన్ రహమాన్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా వివిధ వ్యాధు లపై ఉచిత వైద్య. శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల కు నిస్వార్థమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు ఎయిడ్స్,థైరాయిడ్ రొమ్ము క్యాన్సర్ పై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసామని అనుమానం వస్తే మహిళలు ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా స్క్రీనింగ్ చేసుకున్నట్లయితే వ్యాధి నిర్ధారణ అవుతుందని అందుకు తగిన చికిత్స ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.రొమ్ము క్యాన్సర్ ను నిర్లక్ష్యం చేయరాదని ప్రతీ ఏటా అక్టోబర్ నెలలో ఈ క్యాన్సర్ పై మహిళల్లో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రొమ్ము క్యాన్సర్ లక్షణాల బ్రోచర్ ను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో చైతన్య స్రవంతి ప్రతినిధులు విజయ, రుకీయబాను, శారద.అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 27 :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# శ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 27 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చీరలను..



- పేదలకు పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 27 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, 92వ వార్డు ఇందిరానగర్ కొండపై వెలసియున్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించుకున్న చీరలను స్థానిక ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లిగా దినదినం అభివృద్ధి చెందుతూ.. భకక్తులకు కొంగుబంగారమై, దీవెనలు అందిస్తూ.. నిదర్శనం కలిగిన అమ్మవారిని దర్శనార్థం సుదూర ప్రాంతాలనుండి వచ్చి మొక్కుకున్న చీరలను అమ్మవారికి సమర్పిస్తున్నారు. ఆ చీరలను ఆలయ కమిటి సభ్యులు బద్రపరచి అందజేస్తున్నారు. వారందరికి అమ్మవారి కృప ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ బాలసుబ్రమణ్యం, ప్రముఖ కాంట్రాక్టర్ ఆదినారయణ, శరగడం సురేష్, అధ్యక్షుడు విల్లూరి ప్రకాష్, కార్యదర్శి కోనేటి నూకరాజు, కోశాధికారి రెడ్డి విజయ్, గిడితూరి సూరిబాబు, నానేపల్లి జయశంకర్, దుడ్డు రాము, శీరం రాము, బంగారు తులసీరామ్, బొడ్డేటి ఈశ్వర్రావు, సోద కనకమహాలక్ష్మి, సిరిమళ్ళ గౌరీ, ఉమ, నాగుబిల్లి పణీంద్రకుమార్, కానూరి చక్రవర్తి తదితరులు పాల్గన్నారు.



# వైభవంగా శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి స్వర్ణ పుష్పార్చన





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 27 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఆదివారం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# మంచి మనసున్న సమాజ సేవకులు బండారు త్రినాధ రావు

## కళా సేవ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు



**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 27 :** సమాజ సేవకు అంకితమైన మంచి మనసున్న సమాజ సేవకులు బండారు త్రినాధరావు. ఆయన చిన్నతనం నుండి నియమ నిబద్ధత కలిగిన వ్యక్తి, కష్టపడి చదువుకొని నేవెల్ డాక్ యార్డ్ నందు ఉద్యోగం చేస్తూనే అనేక సమాజ హిత కార్యక్రమాల్లో పాల్గొని, పేదలకు చేసే కార్యక్రమాల్లో తను ఎప్పుడు అందరికంటే ముందు నిలుచుని ఆదర్శంగా నిలిచారని కళా సేవవా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. స్థానిక గోపాలపట్నం కళా సేవాపీఠం సారథ్యంలో స్వర్గీయ బండారు త్రినాథరావుకి శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు త్రినాధరావు చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సోములు బండారు త్రినాధరావు చేసిన సేవలను గుర్తుకు చేశారు. అధ్యక్షులు గోరకల రామదాసు మాట్లాడుతూ బండారు త్రినాధరావుకు సమాజ సేవతో పాటు మిత్రులంటే చాలా ఇష్టం, మిత్రుల ఇండ్లలో జరిగే అన్ని కార్యక్రమాలకు ఆయన తప్పనిసరిగా హాజరయ్యేవారు. ఎవరికైనా అనారోగ్యంతో బాధపడుతున్న, అలాగే మిత్రుల కుటుంబాల్లో పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తన తోటి మిత్రులతో ఈ కష్టాన్ని పంచుకుంటూ ఆర్థికంగా వారిని ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి త్రినాధరావుదని అన్నారు. మాజీ అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ కరోనా సమయంలో అందరూ భయపడిపోయి ఇండ్లకే పరిమితమైన సమయంలో ఆయన తన మిత్రులతో కలిసి ప్రతిరోజు 350 మందికి ఆహారాన్ని తయారు చేయించి, ప్యాకేజ్ చేసి, ద్విచక్ర వాహనంపై బిచ్చగాళ్లకు, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో పేదలకు సుమారు మూడు నెలలపాటు వారికి మధ్యాహ్నం సమయంలో ఆహారం అందించిన గొప్ప సేవకుడని అన్నారు. అలాగే కొంత నూక రాజేశ్వరరావు, గోరపల్లి బంగార్రాజు, బండారు శ్రీనివాసరావు, మిద్దె అప్పారావు, అండి బోయిన శ్రీనివాస్, నవీన్ మాస్టారు, టి. రామచంద్రరావు, ప్రసంగిస్తూ త్రినాధ రావు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం, పరిసరాల పరిశుభ్రత, మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ మొదలగు కార్యక్రమాలపై ప్రసంగించారు. కమిటీ సభ్యులు గంపల అప్పారావు, కే. వెంకట్, ఎం. ఎన్. వి. శ్రీనివాస్, భాస్కర్ పాణిగ్రహి, విశ్వేశ్వరరావు త్రినాధ రావు అనాధలకు, అనాధాశ్రమాలకు, దివ్యాంగులకు, వృద్ధులకు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతకముందు అందరూ ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి ప్రసాద్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, ముదపాక శివ, బి రామకృష్ణ, నంబారు శ్రీనివాసరావు, రాబర్ట్, పోలమరశెట్టి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



# సిగనాపల్లి రంగురాళ్ల క్వారీ లిమిట్స్ లో రాత్రులు గస్తీ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ సిగనాపల్లి రంగురాళ్ల క్వారీ లిమిట్స్ లో గత కొన్ని రోజులుగా రాత్రులు అటవిశాఖ సిబ్బంది గస్తీ తిరుగుతున్నారు. బీట్ ఆఫీసర్ గోపి,ట్రేక్కింగ్ ఫోర్స్ రమణ,లంబన్న(అజయ్) ఈశ్వరరావు తదితరులు రంగురాళ్ల క్వారీ పరిసర ప్రాంతాలలో గస్తీ తిరుగుతున్నారు.

# పనసపల్లి గ్రామస్తులు జనసేన పార్టీలో చేరటానికి సిద్ధం

- గొర్లే వీర వెంకట్ ఆధ్వర్యంలో గంగులయ్య సమక్షంలో త్వరలో జనసేనలో చేరిక





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనసేన పార్టీలో చేరటానికి పలువురు ఆసక్తి చూపిస్తున్నారు.గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీకి చెందిన పనసపల్లి గ్రామస్తులు త్వరలో జనసేన పార్టీలో చేరటానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లే వీర వెంకట్ ఆధ్వర్యంలో అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య సమక్షంలో జనసేన పార్టీలో త్వరలో చేరనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మూడు దఫాలుగా వైసిపి పార్టీని నమ్ముకుని ఏకపక్షంగా ఓట్లు వేసి గెలిపించినప్పటికీ గ్రామంలో కనీసం స్కూల్ బిల్డింగును నిర్మించకపోవడం విచారకరమని, పలువురు వైసీపీ నాయకులు వారి స్వార్థ ప్రయోజనాలు చూసుకుంటున్నారు తప్ప మా గ్రామాభివృద్ధికి సహకరించలేదని అందుకే జనసేన పార్టీలో చేరటానికి నిర్ణయించుకున్నామని గ్రామస్తులు తెలిపారని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ మీడియాకు తెలిపారు. పనసపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నాయకులు గ్రామంలో పర్యటించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొయ్యం ఇమ్మానియేల్, బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు,నాయకులు నాడెలి సత్యారావు, పాంగి చంటిబాబు, నాయుడు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# వరాలిచ్చే కల్పవల్లి... "కల" నెరవేర్చిన చింతాలమ్మ తల్లి...!

వేడుక లా మొక్కుతీర్చుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే దంపతులు





**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 27:** "వరాలు ఇచ్చే కల్పవల్లి, కలలు నెరవేర్చే శ్రీశ్రీశ్రీ చింతాలమ్మ తల్లి" అంటూ వేలాదిమంది భక్తులు, అభిమానులు, పార్టీ శ్రేణుల నడుమ రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు ఆదివారం మండలంలోని చింతాలమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శిరీష కు ఎంత అనూహ్యంగా టిడిపి టికెట్ వరించిందో, అంతే అనూహ్యంగా ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీనికి 'అంతా ఆ చింతాలమ్మ తల్లి దయ' అని భావించారో ఏమో? తెలియదు గాని ఆదివారం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు సుద్దాలమ్మ ఘాట్ రోడ్డుకు విచ్చేసి ఆ తల్లికి సాంప్రదాయబద్ధంగా, శాస్త్ర యుక్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మొక్కు తీర్చుకున్నారు. అనంతరం సుమారు 15 వేల మందికి విందు ఏర్పాటు చేశారు. అంతేగాక ఆ సమయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ ఆవరణ అంతా తీర్థ మహోత్సవములా మారిపోయింది. ఈ సమయంలో పలువురు అభిమానులు పార్టీ కార్యకర్తలు నేతలు ఎమ్మెల్యే శిరీష దంపతులను కలిసి సమస్యలను విన్నవించారు. ఆలయ నిర్మాణానికి సాయం అందించమని గ్రామస్తులు కోరగా ఎమ్మెల్యే దంపతులు రూ. 18,500లు ఆర్థిక సాయం అందించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మండలానికి చెందిన టిడిపి నేతలు గొలిసింగి సత్యనారాయణ, తోట దొరబాబు, కొట్టేటి భాస్కరరావు, కొర్రు రామమూర్తి, కినబెరి వరలక్ష్మి, బూదరాళ్ల పండు, చక్రి తదితర కార్యకర్తలు అభిమానులు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఎండ్ పోలియో డే,రొమ్ము క్యాన్సర్ అవగాహన పై వాక్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 27.** :విశాఖ సాగర తీరంలో ఇంటర్నేషనల్ ఎండ్ పోలియో డే, రొమ్ము క్యాన్సర్ అవగాహన పై నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వాంటమ్ స్పెషలిటీ డయాగ్నస్టిక్స్, రోటరీ క్లబ్ వైజాగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నడక కార్యక్రమాన్ని నెలిమర్ల శాసన సభ్యురాలు శ్రీమతి లోకం నాగ మాధవి పింక్ బెలూన్స్ గాలిలో ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహనా నెలగా గుర్తించడం జరిగిందన్నారు.రొమ్ము క్యాన్సర్ తో మహిళలు ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. మనల్లి పట్టి పిడిస్తున్న మహమ్మారి క్యాన్సర్ అని రోటరీ క్లబ్ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో 50 ఏళ్ళు దాటిన ప్రతి మహిళకు మెమో గ్రామ్ స్క్రినింగ్ తప్పనిసరి చేశారన్నారు. భారత దేశంలో వాటిని ఎక్కువ ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలన్నారు. ప్రజల్లో వర్క్ లైఫ్, హెల్త్ బ్యాలన్స్ సిస్టమ్ తప్పిందన్నారు. దానిపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. పోలియో మనం దేశంలోనికి రాకుండా చూసుకోవలసిన అవసరం ఉందన్నారు.

క్వాంటమ్ స్పెషలిటీ డయాగ్నస్టిక్స్, ఫౌండర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ తో మహిళలు మృత్యువాత పడుతున్నారని చెప్పారు. ప్రివెన్షన్ తో వాటి బారిన పడకుండా ఉండవచ్చునని చెప్పారు ప్రజల్లో అవగాహనా కల్పించడమే వాక్ లక్ష్యం అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు, కేజిహెచ్ గైనకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ రోగు లకు ట్రీట్మెంట్ తో ఇవ్వడంతో పాటు సామాజిక బాధ్యత కూడా తమపై ఉందన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ లను ముందుగానే గుర్తించి చికిత్స అందించ వచ్చున్నారు. మహి ళలు పరీక్షలు చేయించుకోవడం ద్వారా వీటి బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. కే.జీ.హెచ్ లో ప్యాపస్మియర్, మెమెగ్రాప్ టెస్ట్ లను ఉచితంగా చేస్తున్నారని పేర్కొన్నారు

2015 కే పోలియో రహిత దేశంగా డిక్లర్ గా చేసుకున్నామని చెప్పారు.ఈ సందర్భంగా ఫ్లాష్ మాబ్ నిర్వహించారు

ఈ కార్యక్రమంలో జీసీసీ వైస్ చైర్మన్ అండ్ ఎండి కల్పనా కుమారి, ఎండి డాక్టర్ సుస్మా, క్వాంటమ్ స్పెషలిటీ డయాగ్నస్టిక్స్ మేనేజర్ బీవీఎన్ రావు డీఎం రావు, దేవీ రావు, త్రినాథ్, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు

# మెప్మా అర్బన్ బజార్ ను ప్రారంభించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 27** :దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివా స్ని సింహాచలం దేవస్థానం ఆలయ ఈ.వో త్రినా ధ్ శివాజిపాలెం క్యాంపు కార్యాలయం కలిశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వ చనం చేశారు.అనంతరం స్వామి వారి చిత్ర పటాన్ని, తీర్థ ప్రసాదములును అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఎ.ఈ.ఓ ఆనం దరావు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు, అనంతరం మెప్మా అర్బన్ బజార్ ను ప్రారంభించిన వంశీ కృష్ణ శ్రీనివాస్ జొన్ - 4 కార్యాలయం లో ఏర్పా టు చేసిన మెప్మా అర్బన్ బజార్ ను ఎమ్మె ల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రతి నెల రెండు రోజులు నిర్వహిస్తున్న ఈ కార్య క్రమంలో విశేష స్పందన వస్తుందని నిర్వహకులు తెలిపారు.ఎస్.హెచ్.జి ప్రొడక్ట్ లను ,వారు ఉత్పత్తులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఫణి రామ్,మల్లయ్య నాయుడు, పద్మ , టీ.డీ.పీ, బి.జె.పి, జనసేన నాయకులు పాల్గొన్నారు,ద్వారకా నగర్ 3వ లైన్ లో నూతన "హెూటల్ పార్కును" దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభిం చారు. నూతన హంగులతో ఏర్పాటు చేశామని హెూటల్ యాజమాన్యం తెలిపారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమా నులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# ప్రజలు క్షమించరు అనే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి

- గిరిప్రసాద్ ఇతరుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి
- మాజీ ఏఎంసీ డైరెక్టర్ వీరోజీ త్రిమూర్తులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్27**: వైసీపీలో పదవులు పొంది జనసేన పార్టీలో చేరటం సిగ్గుచేటు అని, ప్రజలు క్షమించరు అని అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, లకవరపేట మాజీ సర్పంచ్ రామారావు, వైసిపి నాయకులు వంతల చంటిబాబు పత్రికా ప్రకటన ఇవ్వడంపై మాజీ ఏఎంసి డైరెక్టర్ వీరోజి త్రిమూర్తులు తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం వైసీపీ పార్టీలో ఉన్న కంకిపాటి గిరిప్రసాద్ ఏ పార్టీ నుండి వచ్చారో గుర్తుపెట్టుకోవాలని, బిజెపి నుండి వలస వచ్చి వైసీపీలో జిల్లా కార్యదర్శిగా పదవి పొంది ఇప్పుడు మమ్మల్ని విమర్శించటం సిగ్గుచేటు అని అన్నారు. అలాగే లకవరపుపేట మాజీ సర్పంచ్ రామారావు కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన వారు కారా అని ప్రశ్నించారు.అలాగే వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తులు కూడా వారి స్థాయిని మరిచి విమర్శించటం సిగ్గుచేటు అని, ఇతరులను విమర్శించే ముందు వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. మేము స్వార్థం కోసం పార్టీ మారలేదని, స్వార్థం కోసం ఆలోచించే వ్యక్తులు మీరేనని, పదవుల కోసం పాకులాడేది మీరేనని కంకిపాటి గిరిప్రసాద్, రామారావు లను ఉద్దేశించి అన్నారు. ప్రజా శ్రేయస్సు కొరకు,అభివృద్ధి కొరకు పార్టీ మారడం జరిగిందని, మీలా స్వార్థం కోసం వచ్చిన వారము కాదని అన్నారు. నీలాగా పార్టీలోకి రాగానే పదవుల కోసం పాపులాడలేదు అని మేము పార్టీ సింబల్ తో గెలుపొందలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరోజీ త్రిమూర్తులు, జుంబు బాలరాజు,కశింకోట వెంకటరమణ,గెమ్మెలి దొరబాబు, గబులంగి జోగిరాజు( తెలన్న)తదితరులు పాల్గొన్నారు.

# సింగవరం కాలనీలో హనుమాన్ సహిత సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట





**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 27:** 'రామనామ జపం, ఎంతో రమణీయం, ఆధ్యాత్మికం, ఆనందం, ఆహ్లాదం, సకల సంతోషాల నిలయం' అంటూ పలువురు భక్తులు తరించిపోయారు.

మండలంలోని సింగవరం ఐటీడీఏ కాలనీలో ఆదివారం శ్రీ హనుమాన్ సహిత సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట జలుమూరి వెంకటగిరి బాబు దంపతులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమ ఆద్యంతం భీమిలి సద్గురు సేవాస్త్రం స్వామీజీ శ్రీ సాయిరాం స్వామీజీ పర్యవేక్షణలో శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీ స్వరూపానంద పంతులు వారు నిర్వహించారు. అనంతరం జరిగిన కళ్యాణంలో ఎనిమిది దంపతులజంటలు పాల్గొననగా శ్రీ సీతారాముని కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు .మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు విశేషంగా పాల్గొన్న ఈ ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చివర వరకు రామనామ జపంతో మారుమ్రోగి పోయింది.అనంతరం జరిగిన అన్న సంతర్పణలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ గ్రామస్తులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ గుడి నిర్మాణానికి విగ్రహాలు విరాళంగా అందజేసిన సద్గురు సేవాస్త్రం భీమునిపట్నం సాయిరాంస్వామీజీకి వారి బృందానికి గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

గుడి నిర్మించుకుంటే విగ్రహాలు విరివిగా అందిస్తాం

అనంతరం ఈ గుడికి విగ్రహాలు అందించిన సాయిరాం స్వామిజీ మాట్లాడుతూ- ప్రతి గ్రామంలో గుడులు ఉండాలన్నారు.నిత్యం దైవనామ జపం చేస్తే సకల సంతోషాలు కలుగుతాయన్నారు. ఇప్పటి వరకు 810విగ్రహాలు ఉచితంగా అందించామని,కొయ్యూరు మండలంలో 118 విగ్రహాలు ఇచ్చామన్నారు. ఏ గ్రామం వారైనా సంకల్పించి గుడి నిర్మిస్తే విగ్రహాలు ఉచితంగా ఇస్తామని అన్నారు.ఎటువంటి విరాళాలు లేకుండా గుడి నిర్మించుకున్న సింగవరం గ్రామస్తులను స్వామీజీ అభినందించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్త కమిటీ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని సిరగం రహదారి.

**మండల కేంద్రం నుండి సిరగం పంచాయతీ కేంద్రం వరకు**

**తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.**

**సిపిఎం పార్టీ డిమాండ్.**



**అరకులోయ పేన్ పవర్ 27:**అరకులోయ మండల కేంద్రం నుండి శిరగం గ్రామపంచాయతీ కేంద్రం వరకు రోడ్డు రహదారి మరమత్తుల నిర్మాణం పనులు చేపట్టాలని

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కిండంగి రామారావు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆద్వర్యంలో సిరగం ప్రధాన రోడ్డుపై బైఠాయించి రాస్తారో నిరసన వ్యక్తం చేశారు. సందివలస గ్రామస్తులు సిపిఎం పార్టీ నాయకులు కలిసి ప్రభుత్వ అధికారులకు నిరాశన తెలిపారు.మారుమూల పంచాయతీ అభివృద్ధికి దూరంగా రవాణా సౌకర్యాలు సక్రమంగా లేక పంచాయతీ ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా మా పంచాయతీకి ఎటువంటి అభివృద్ధి జరగడం లేదని గిరిజన సమగ్ర అభివృద్ధి సంస్థ ఐటిడిఏ నిర్లక్ష్యం వల్ల మా పంచాయతీలో రోడ్డు మార్గం మరమ్మత్తులకు నోచుకోలేదని, ప్రజలు చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ప్రచారానికి పరిమితం

అవుతున్నారు.ఉమ్మడిజిల్లా పరిషత్ లో అభివృద్ధి కోసం నిధులు కేటయింపులో అల్లూరి జిల్లాకు ఒక్క పైసకూడనూ కేటాయించలేదని ఇప్పటి కైనా మా రోడ్డు సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమన్న, చిట్టిబాబు, యువకులు, గిరిజన గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ ను ఏడాది కోలుకోలేనంత దెబ్బకొట్టిన ఇజ్రాయెల్

**హైదరాబాద్ పెన్ పవర్:** గత ఏడాది అక్టోబరు 7న హమాస్ భయంకర దాడితో మొదలైన ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పుడు బహుముఖంగా మారింది. ఓవైపు హమాస్ మరోవైపు హిజ్బుల్లా మిలిటెంట్ గ్రూప్ లు, ఇంకోవైపు వీటికి ఇరాన్ మద్దతు ఇచ్చే ఇరాన్ తో ఇజ్రాయెల్ సమరం సాగిస్తోంది. యెమెన్ లోని హూతీలూ తరచూ దాడులకు దిగుతున్నారు. ఇక ఏప్రిల్ నెలలో లెబనాన్ లో ఉన్న ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్జీసీ) పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. పలువురిని హతమార్చింది. జూలైలో ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి వచ్చిన హమాస్ పొలిటికల్ విభాగం చీఫ్ ఇస్మాయిల్ హనియేను చంపేసింది. దీంతో ఇరాన్ అగ్గి మీద గుగ్గిలం అయింది. ఇజ్రాయెల్ మీదకు ఈ నెల 1న 200 వరకు క్షిపణులను ప్రయోగించింది. దీనికి ప్రతీకారం ఉంటుందని ఇజ్రాయెల్ చెప్పినా.. 25 రోజులు ఆగింది.



**అనేక భయాందోళనల మధ్య**

ఇరాన్ అణు శక్తి ఉన్న దేశం. దాని అణుస్థావరాలపై దాడి చేస్తే పెను విధ్వంసమే. దీంతో అమెరికా సహా పలు దేశాలు రంగంలోకి దిగి ఇజ్రాయెల్ ను సముదాయించాయి. ఇరాన్ అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకోబోమని ఇజ్రాయెల్ చేత చెప్పించాయి. అయితే, 25 రోజుల తర్వాత శనివారం ఇజ్రాయెల్ తమ ప్రతీకారం ఎలా ఉంటుందో చూపించింది. ఈ నెల 1న తమపై దాడికి కొన్ని వారాల క్రితం ఇరాన్ ఏ క్షిపణులను వాడిందో.. వాటి తయారీ కేంద్రాలనే దెబ్బతీసింది.

**ఏడాది నుంచి రెండేళ్లయినా..**

ఆయుధ సాయంతో మిలిటెంట్ గ్రూప్ లు హమాస్, హిజ్బుల్లాలకు వెన్నుదన్నుగా నిలిచే ఇరాన్ వెన్ను విరిచింది ఇజ్రాయెల్. క్షిపణి తయారీ కేంద్రాలను నాశనం చేయడం ద్వారా ఈ పని చేసింది. ఈ క్షిపణి తయారీ ఫ్యాక్టరీలు కోలుకోవాలంటే కనీసం ఏడాది నుంచి రెండేళ్లు పడుతుందని సమాచారం. క్షిపణుల్లో వాడే ఘన ఇంధన మిశ్రమాన్ని తయారు చేసే 12 పైగా ప్రదేశాలను ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు ధ్వంసం చేశాయి. ఈ పరికరాలను ఇరాన్ చైనా లేదా మరేదైనా దేశం నుంచి దిగుమతి చేసుకోవాల్సిందే. సొంతంగా తయారు చేయలేదు. ఇక టెహ్రాన్ లోని అణు శక్తి కేంద్రానికి రక్షణగా ఉన్న ఎస్-300 గగనతల రక్షణ వ్యవస్థనూ ఇజ్రాయెల్ దారుణంగా దెబ్బతీసింది. పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్ లో డ్రోన్ల తయారీ యూనిట్ నూ ఇజ్రాయెల్ జెట్లు ధ్వంసం చేశాయి.

**ఆ రెండు క్షిపణుల ఇంధనం..**

ఖైబర్, హజ్ ఖాసీం అనేవి ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు. కాగా, అక్టోబరు 1, అంతకుముందు ఈ రెండు క్షిపణులనే ఇజ్రాయెల్ మీద దాడికి ఇరాన్ వాడింది. ఈ రెండు క్షిపణుల్లో వాడే ఘన ఇంధనాన్ని తయారు చేసే కర్మాగారం ఇజ్రాయెల్ దాడుల్లో పూర్తిగా ధ్వంసమైంది. ఇది ఇరాన్ మిసైల్ ప్రోగ్రామ్ కు వెన్నెముక. దీనిలోని 20 హెవీ ఫ్యూయల్ మిక్సర్లు ధ్వంసమయ్యాయని.. ఒక్కో దాని ఖరీదు 2 మిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా. ఈ మిక్సర్లను తిరిగి అమర్చాలంటే ఏడాది, పాత స్థితికి చేరాలంటే రెండేళ్లు పట్టొచ్చుట. కాగా, పర్చిన్, మరోచోట బాలిస్టిక్ మిసైల్ కాంప్లెక్సులు దెబ్బతిన్నాయి. పర్చిన్ సైనిక సముదాయంలో మూడు భవనాలు దెబ్బతిన్నాయట. ఈ ఘన ఇంధనం మిక్సర్ తయారీ, ఎగుమతి పై ఆంక్షలు ఉండడం గమనార్హం. వీటిని ఇరాన్ భారీగా డబ్బు ఖర్చు పెట్టి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు ఇజ్రాయెల్ దెబ్బతో.. ఇరాన్ క్షిపణి తయారీ సామర్థ్యం కుప్పకూలిందని నిపుణులు పేర్కొంటున్నారు.

# షర్మిలతో తాడో పేడో : గట్టిగానే వైసీపీ టార్గెట్

**హైదరాబాద్ పెన్ పవర్:** వైఎస్సార్ తనయ వైఎస్ జగన్ సోదరి ఇలా షర్మిలకు రెండు ట్యాగ్స్ ఉన్నాయి. దాంతో ఆమె మీద విమర్శలు చేయాలంటే వైసీపీ నేతలకు అవి అడ్డు వస్తున్నాయి. అయితే ఇపుడు అధినాయకత్వం నయా వ్యూహం మేరకు అవేమీ అడ్డు కానే కావు. టీడీపీ నేతల మాదిరిగానే షర్మిలను సైతం గట్టిగానే టార్గెట్ చేయాలన్నది ఒక విధాన నిర్ణయం. దీని ప్రకారం చూస్తే షర్మిల జగన్ సోదరి అని ఒక సున్నితమైన బంధం భావోద్వేగ మన్నది అసలు ఉండదనే అంటున్నారు. ఆమెను సిసలైన రాజకీయ ప్రత్యర్థిగానే భావించి దాడి చేయాల్సిందే అని హై కమాండ్ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని అంటున్నారు. ఈ క్రమంలో చూసుకుంటే కనుక వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి నుంచి మొదలుపెడితే మాజీ మంత్రి పేర్ని నాని, కడప జిల్లా పులివెందుల నుంచి సతీష్ రెడ్డి, చిత్తూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విశాఖ నుంచి గుడివాడ అమర్నాథ్, వైసీపీ ఏపీ మహిళా విభాగం చైర్మన్ వరుదు కళ్యాణి అంతా కలసి ఒక్కసారిగా షర్మిల మీద విమర్శలు ఎక్కుపెట్టారు. షర్మిల చంద్రబాబులను కలుపుతూ వీరంతా ప్రెస్ మీట్ ద్వారా తీవ్ర విమర్శలు చేశారు. జగన్ ని మళ్లీ జైలుకు పంపించడానికి చంద్రబాబు కుట్ర చేస్తున్నారని దానిలో షర్మిల పావుగా మారిందని వారు విమర్శించారు. సొంత అన్నను జైలుకు పంపడానికే షర్మిల ఇలా చేయడం దారుణమని కూడా ఘాటుగా విమర్శించారు. ఆమె బాబు కళ్లలో ఆనందం చూడడానికే పడరాని పాట్లు పడుతున్నారని కూడా అంటున్నారు. షర్మిల వైఖరి వల్లనే వైఎస్సార్ కుటుంబానికి ఇబ్బందులు వస్తున్నాయని కూడా ఆరోపిస్తున్నారు. జగన్ ని జైలుకు పంపించిన వారితో షర్మిల చేతులు కలపడం కంటే దిగజారుడు రాజకీయం మరోటి లేదని అంటున్నారు. ఇలా అంతా కలసి షర్మిల మీద ఒక్కసారిగా విరుచుకుపడడానికి వైసీపీ మారిన వ్యూహమే




కారణం అని అంటున్నారు. షర్మిల ఎక్కడా జగని స్పేర్ చేయడం లేదు. ఆమెను పీసీసీ చీఫ్ గా అయిన మొదట్లో పెద్దగా వైసీపీ పట్టించుకోలేదు. ఫలితంగా ఆమె చేసిన ఆరోపణలు జనంలోకి వెళ్ళి 2024 ఎన్నికల్లో వైసీపీకి కనీసం ప్రతిపక్ష పార్టీకి అవసరమైన సీట్లు కూడా దక్కలేదు అని అంటున్నారు. ఓటమి తరువాత ఎటూ షర్మిల అధికార టీడీపీ కూటమి మీందనే విమర్శలు చేస్తుందని అనుకున్నారు కానీ ఆమె జగన్ మీదనే దాడి చేస్తున్నారు. ఆయననే టార్గెట్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఆస్తుల ఇష్యూ బయటకు వచ్చింది. తల్లిని చెల్లెలుని అని చూడకుండా కోర్టులకు జగన్ ఈడ్చారు అని షర్మిల మీడియా మీటింగ్స్ పెట్టి మరీ వైసీపీని అతలాకుతలం చేస్తున్నారు. దాంతో జగన్ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని పార్టీ హై కమాండ్ ఆలస్యంగా అయినా గుర్తించింది అని అంటున్నారు.

ముఖ్యంగా మహిళలలో ఈ అంశాలు వెళ్తే నెగిటివిటీ పార్టీకి పెరిగే వీలు ఉందని కూడా అంటున్నారు. దాంతో షర్మిల వాయిస్ బయటకు వెళ్లేలోగా దానికి రెట్టింపు వాయిస్ తో వైసీపీ నేతలు ఎక్కడికక్కడ ప్రెస్ మీట్లు పెట్టి వాస్తవాలు చెబితే జనాలు అర్థం చేసుకుంటారు అని భావిస్తున్నారు. షర్మిల ఏకంగా వైసీపీ రాజకీయ పునాదుల మీదనే దాడి చేస్తున్నారని అంతిమంగా వైసీపీ ఉనికికే ముప్పు వాటిల్లుతుందని కూడా ఆందోళన చెందుతున్న క్రమంలోనే పార్టీ మొత్తాన్ని పిలిచి మరీ షర్మిలకు వ్యతిరేకంగా ప్రకటనలు ఇప్పిస్తున్నారు అని అంటున్నారు. షర్మిల చేసిన పని వల్ల జగన్ బెయిల్ రద్దు అయి ఆయన జైలుకు వెళ్తారు అన్నది జనంలోకి తీసుకుని పోవాలని కూడా వైసీపీ హై కమాండ్ భావిస్తోంది. జగన్ సోదరి అని షర్మిలను ఇక మీదట ఎక్కడా స్పేర్ చేయాల్సిన అవసరం లేదని కూడా పార్టీ నేతలకు ఆదేశాలు స్పష్టంగా వెళ్లాయని అంటున్నారు. దాంతో షర్మిల మీద స్ట్రాంగ్ గానే అంతా విమర్శలు గుప్పించారు. మరో వైపు షర్మిలకు చంద్రబాబు టీడీపీ మద్దతు తెలపడాన్ని కూడా వైసీపీ నేతలు ముడిపెడుతూ ఆమె ఆ పార్టీతో కుమ్మక్కు అయింది అన్నది కూడా ప్రచారంలోకి తెస్తున్నారు. మొత్తానికి షర్మిలతో తాడో పేడో తేల్చుకునేందుకు వైసీపీ హై కమాండ్ రెడీ అయింది అని అంటున్నారు. మరి షర్మిల విషయంలో వార్ ఇక్కడితో ఆగుతుందా ఇంకా కొనసాగుతుందా అంటే విశ్లేషణలు కనుక చూస్తే ఇపుడే అసలైన కథ మొదలైంది అని అంటున్నారు. సో ముందు ముందు షర్మిల వర్సెస్ వైసీపీ ఒక టీవీ సీరియల్ మాదిరిగా కొనసాగే చాన్స్ ఉంది అని అంటున్నారు.

## ఈ ఏడాదిలో ఇప్పటివరకు అంతమందిని పంపేసిన అగ్రరాజ్యం




**హైదరాబాద్ పెన్ పవర్:** అగ్రరాజ్యం తన దేశంలో అక్రమంగా ఉండే వారిని వెతికి వెతికి మరీ వారిని వారి దేశాలకు పంపుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు అక్రమంగా ఉంటున్న విదేశీయుల్ని ప్రత్యేక విమానాల్లో తిరిగి పంపేస్తున్న వివరాలు ఆసక్తికరంగా మారాయి. అక్రమ వలసదారుల్ని నియంత్రించేందుకు ప్రయత్నం చేస్తున్న యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ హోంల్యాండ్.. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు తాము పంపేసిన విదేశీయుల వివరాల్ని వెల్లడించింది. ఈ విదేశీయుల్లో భారతీయులు కూడా భారీగానే ఉన్నారు. అయితే.. ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వం కూడా తమకు సహకరిస్తున్నట్లు అమెరికా చెబుతోంది. చట్టబద్ధత లేకుండా అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిని వెనక్కి పంపే కార్యక్రమంలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1.6 లక్షల మందిని పంపినట్లుగా పేర్కొంది. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లుగా చెబుతున్నారు. అక్రమంగావలస ఉంటున్న విదేశీయుల్ని గుర్తించిన అమెరికా అధికారులు 495 ప్రత్యేక విమానాల్లో భారీగా విదేశీయుల్ని వారి దేశాలకు పంపేశారు. ఇలా అక్రమంగా వచ్చిన విదేశీయులు దాదాపు 145 దేశాలకు చెందిన వారున్నట్లు వెల్లడైంది. అక్రమంగా వలస ఉంటున్నవారిలో భారత్.. కొలంబియా.. ఈక్వెడార్.. పెరూ.. ఈజిప్టు.. మారిటానియా.. సెనెగల్.. ఉజ్బెకిస్థాన్.. చైనా దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. అమెరికా చేపట్టిన ఈ చర్యల కారణంగా అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికారిక వలసలు 55 శాతం తగ్గినట్లుగా చెబుతున్నారు. అక్రమ వలసల్ని నియంత్రించటం ద్వారా చట్టబద్ధమైన వలస మార్గాల్ని ప్రోత్సహించుకోవటానికేనని.. తన చర్యల్ని అగ్రరాజ్యం సమర్థించుకుంది.

# పొంగులేటి బాంబులకు ఇవేం ఊహాగానాలు?

**హైదరాబాద్ పెన్ పవర్:** కీలక స్థానంలో ఉన్న నేత నుంచి ఒక మాట వచ్చిందంటే.. దాని వెనుక చాలానే లెక్కలు ఉండొచ్చు. ఈ అంశాన్ని వదిలేసి.. ఎవరి మనసుకు తోచింది వారు విశ్లేషణలు చేయటం.. అంచనాలకు వచ్చేయటం ఈ మధ్యన ఎక్కువైంది. ఎంత సంచలనమైతే మాత్రం.. అందులో అంతో ఇంతో లాజిక్కు లేకుండా ఉండటం అంతంతకు ఎక్కువైపోతోంది. దీనికి తోడు.. అసలేం జరుగుతుందన్న విషయాలకు సంబంధించిన ఫస్ట్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్ లేకపోవటం ఒక సమస్య. ఇదే తరచూ విశ్లేషణలు చేసే వారికి ఎదురవుతున్న ఇబ్బంది. దీంతో.. తమ మనసుకు తోచిన అంశాలే వాస్తవాలుగా ప్రపంచానికి చెప్పే ప్రయత్నంతో నిజాల కంటే కూడా అసత్యాలే ఎక్కువగా ప్రచారంలోకి వస్తున్నాయి. రేవంత్ ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మధ్యన ఒక కీలక వ్యాఖ్య చేశారు. త్వరలో తాను బాంబులాంటి వార్తను చెప్పనున్నట్లు ప్రకటించారు. అంతే.. ఎవరికి వారు తమకు తోచిన విశ్లేషణను తెర మీదకు తీసుకొస్తున్నారు. అవగాహన లేని వారి సంగతిని కాస్త పక్కన పెడదాం. విస్మయానికి గురి చేసే అంశం ఏమంటే.. మీడియాలో కాస్తోకూస్తో పలుకుబడి ఉన్న కొందరు సైతం ఇష్టారాజ్యంగా విశ్లేషణల్ని వండేయటంతో పెద్ద చిక్కుగా మారింది. దీంతో ఎప్పుడు ఎవరు ఎలాంటి విశ్లేషణలు చేస్తారో తెలియని పరిస్థితి. పొంగులేటి బాంబు లాంటి వ్యాఖ్యకు.. వాస్తవానికి ఏ మాత్రం సూట్ కాని విశ్లేషణను చేయటం.. అది కాస్తా వైరల్ గా మారింది. ఇప్పుడు కొన్ని సెక్షన్లలో హాట్ టాపిక్ అయ్యింది. ఇంతకూ ఆ విశ్లేషణ ఏమంటే.. గులాబీ పార్టీలో అత్యంత కీలకమైన వారు ఎవరంటే మొదటి స్థానంలో కేసీఆర్.. రెండో స్థానంలో కేటీఆర్.. మూడో స్థానంలో ఉన్న హరీశ్ రావులను.. వేర్వేరు అంశాలకు సంబంధించిన కేసుల్లో అరెస్టు చేస్తారన్న అంచనాలను వెల్లడించారు. నిజంగానే.. అంత అవకాశం ఉందా? అన్నదే చూస్తే.. ఏ ప్రభుత్వం కూడా ఇంతటి తెలివితక్కువ నిర్ణయాల్ని తీసుకునే వీల్లేదని చెప్పాలి. ఎందుకంటే.. ప్రముఖులు ఎవరిని అరెస్టు చేసినా.. అదెంత తీవ్రమైన అంశంగా మారుతుందన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీనికి తోడు అరెస్టు కానంత వరకు లెక్కలు వేరుంటాయి. ఒక్కసారి అరెస్టు అయి.. జైలు జీవితానికి సిద్ధమైతే ప్రజల్లో వెల్లువెత్తే సానుభూతి వేరే స్థాయిలో ఉంటాయి. కొన్ని నెలల క్రితం ఏపీలో అప్పటి సర్కారు తీసుకున్న నిర్ణయాలు.. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల గురించి అవగాహన ఉన్న వారెవరూ కూడా తాజా విశ్లేషణను అంగీకరించే పరిస్థితుల్లో లేరనే చెప్పాలి. ఏమైనా ఇదిగో తోకఅంటే.. అదిగో పులి అనటం ఒక ఎత్తు. అందుకు భిన్నంగా తోక ఇందాక కనిపించింది.. అది కచ్చితంగా పులిదే అయి ఉంటుందన్న భావనతో విశ్లేషణలు చేయటమే పెద్ద సమస్య. దాని నుంచి ఎప్పుడు బయటకు వస్తారో చూడాలి.



# మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు.. నియోజకవర్గానికి 3500



**హైదరాబాద్ పెన్ పవర్:** కొన్ని పథకాల్ని తలకెత్తుకోకపోవటమే మంచిది. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిస్ అవుతున్నట్లుగా కనిపిస్తోంది. పదేళ్లు తెలంగాణను పాలించిన కేసీఆర్ చేసిన తప్పుల్నే.. రేవంత్ కూడా చేయటం ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల గురించి తెలిసిందే. వేలాదిఇళ్లను భారీ ఎత్తున నిర్మించినప్పటికీ.. వాటిని లబ్ధిదారులకు ఇచ్చే విషయంలో చోటుచేసుకున్న తల నొప్పుల కారణంగా.. నిర్మాణం పూర్తి చేసి ఏళ్లు గడుస్తున్నా.. లబ్ధిదారులకు అందించకుండా అలా ఉంచేశారు. దీనికి కారణం.. ఉన్న ఇళ్లు కొన్ని అయితే.. లబ్ధిదారులు బోలెడంత మంది. ఒకరికి ఇల్లు ఇస్తే.. తొమ్మిది మందికి ఇవ్వని పరిస్థితి అవుతుంది. ఒకరికి సానుకూలంగా ఉండే ఈ పరిణామం.. తొమ్మిది మందిని ప్రభుత్వానికి వ్యతిరేకించేలా చేస్తుంది. అందుకే.. వేలాది ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకొని ఉన్నా.. నేటికి ఇవ్వని పరిస్థితి. ఇదంతా చూసినప్పుడు వేలాది కోట్ల రూపాయిలు ఖర్చు చేసి నిర్మించిన ఇళ్లు.. ఎందుకు పనికి రాక.. నిరుపయోగంగా నిలిచిపోయిన దుస్థితి. ఈ కారణంగా హౌసింగ్ విషయంలో ఆచితూచి అడుగులు వేయాల్సిన అవసరం రేవంత్ మీద ఉందన్న మాట బలంగా వినిపించింది. అయితే.. ఈ సూచనల్ని రేవంత్ సర్కారు పట్టించుకోలేదు. తాజాగా దీపావళి కానుకగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు వీలుగా కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ పథకాన్ని ప్రకటించారు. అయితే.. దీపావళి అమావాస్య కావటంతో.. ఆ తర్వాత మంచి రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. పార్టీలు.. కులాలు.. మతాలకు అతీతంగా గ్రామ సభలు నిర్వహించి బహు పేదల్ని ఎంపిక చేస్తామని చెప్పారు. అయితే.. ఇలాంటి ప్రకటనే గతంలో కేసీఆర్ చేశారు. కానీ.. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఆ మాటను నిలబెట్టుకోలేకపోయారు. దీనికి కారణం.. పథకాన్ని ప్రారంభంలో ఉండే ఉత్సాహం.. పంపిణీ వద్దకు వచ్చేసరికి సంక్లిష్టత చోటుచేసుకుంటుంది. దీంతో.. లబ్ధిదారుల ఎంపిక తలనొప్పిగా మారి.. స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న ఉద్దేశంతో పంపిణీని ఆపేయటం జరుగుతుంది. గత ప్రభుత్వంలోనూ అదే జరిగింది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితే ఉంటుందన్న మాట వినిపిస్తోంది. కేసీఆర్ చేసిన తప్పునే రేవంత్ రెడ్డి చేయటం ఇప్పుడు చర్చగా మారింది. కేసీఆర్ బాటలో పయనిస్తున్నారన్న వేళ.. ఆయనకు భిన్నంగా చేస్తారా? లేదంటే కోరి కష్టాల్ని కొని తెచ్చుకోనున్నారా? అన్నది కాలమే డిసైడ్ చేయాలి. అప్పటివరకు వెయిట్ చేయక తప్పదు.

# అవంతి సారూ... ఎక్కడ ఉన్నారో ?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీలో మూడేళ్ళ పాటు మంత్రిగా పనిచేసి కీలక నేతగా విశాఖ జిల్లా వైసీపీ ప్రెసిడెంట్ గా పనిచేసిన అవంతి శ్రీనివాసరావు ఇటీవల ఎన్నికల్లో ఓటమి తరువాత పెద్దగా కనిపించడం లేదు. ఆ మధ్యన జగన్ విశాఖ జిల్లా సమావేశం నిర్వహిస్తే ఆయన కనిపించారు. అయితే జగన్ విజయనగరం గుర్ల మండలంలో అతిసార బాధితులను పరామర్శించడానికి వచ్చి వెళ్తునప్పుడు విశాఖలో చాలా మంది వైసీపీ నేతలు ఆయనను కలిసారు. అయితే ఎక్కడా అవంతి శ్రీనివాసరావు అయితే కనిపించడం లేదు అని అంటున్నారు. ఆయన మీడియా ముందుకు కూడా పెద్దగా రావడం లేదు. ఏపీలోనే ఆయన మీద పోటీ చేసి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన గంటా శ్రీనివాసరావుది అత్యధిక మెజారిటీగా ఉంది. అంతలా భీమిలీలో వైసీపీ ఓటమి పాలు అయింది. ఇక గంటా బలమైన నేత అని వేరేగా చెప్పాల్సింది లేదు. ఆయన తన వారసుడిగా కుమారుడు గంటా రవితేజాను తెచ్చే ప్రయత్నంలో ఉన్నారని అంటున్నారు. మరో వైపు చూస్తే జనసేన కూడా భీమిలీలో గట్టిగా ఉంది. ఆ పార్టీ నుంచి 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన పంచకర్ల సందీప్ కి పాతిక వేల దాకా ఓట్లు వచ్చాయి. ఇపుడు జనసేనకు మరింత ఆదరణ పెరిగింది. ఈ రెండు పార్టీలూ కూటమి ప్రభుత్వంలోనే ఉన్నాయి. దాంతో అత్యంత పటిష్టంగా భీమిలీలో కూటమి ఉంది. మరో వైపు వైసీపీలో నేతలు కూడా సైలెంట్ అయిపోయారు. అవంతి సైతం తమ విద్యా సంస్థలు వ్యాపారాల మీదనే ఫోకస్ పెడుతున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఆయనకు వైసీపీ జిల్లా అధ్యక్ష పదవిని ఇస్తారని అనుకున్నా అది కాస్తా మరో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి వెళ్ళిందని అంటున్నారు. దాంతో దాని మీద కూడా ఆయన అసంతృప్తిగా ఉన్నారా అన్న చర్చ ఉంది. అంతే కాదు గతంలో విజయసాయిరెడ్డి రీజనల్ కో ఆర్డినేటర్ గా ఉన్నపుడు ఇద్దరి మధ్యన గ్యాప్ వచ్చి రాజకీయంగా అవంతి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఇపుడు మళ్లీ విజయసాయిరెడ్డిని రీజనల్ ఓ ఆర్డినేటర్ గా ప్రకటించడంతో కూడా ఆయన లూప్ లైన్ లోకి వెళ్ళిపోయారు అని అంటున్నారు. మొత్తం మీద బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు అయిన ఈ మాజీ మంత్రి వైసీపీలో ఉన్నట్లా లేనట్లా అన్నట్లుగా ఉన్నారని అంటున్నారు. ఆయనకు టీడీపీలో కానీ జనసేనలో కానీ వెళ్లేందుకు ఆస్కారం లేకపోవడం కూడా ఇబ్బందే అని అంటున్నారు. ఇక ఆయనకు ఉన్న ఆప్షన్ బీజేపీ. అందులోకి వెళ్లలేకపోతే వైసీపీలోనే ఇలా సైలెంట్ గా ఉండాల్సిందే అంటున్నారు. మరి విజయసాయిరెడ్డి రాకతో అటు విజయనగరం జిల్లాలో బొత్స వర్గం కూడా గుర్రుమంటోంది అన్న ప్రచారం ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి ఈ సమస్యలను ఎలా సర్దుబాటు చేస్తారో చూడాల్సిందే అంటున్నారు.

## పాకిస్థాన్ సెంట్రల్ కాంట్రాక్ట్.. ఐదుగురు సీనియర్ ఆటగాళ్లు ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్తాన్ క్రికెట్ బోర్డు 2024-25 అంతర్జాతీయ సీజన్ కోసం సెంట్రల్ కాంట్రాక్ట్‌లను ఆదివారం (అక్టోబర్ 27) ప్రకటించింది. జూలై 1, 2024 నుండి ఈ కాంట్రాక్ట్ అమలులోకి వస్తుంది. సీనియర్ ప్లేయర్లు ఫఖర్ జమాన్, ఇమామ్-ఉల్ హక్, హసన్ అలీ, ఇఫ్తికర్ అహ్మద్, సర్ఫరాజ్ ఖాన్ పాక్ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుండి తొలగించబడ్డారు.

ఇంగ్లాండ్ తో రెండు, మూడు టెస్టులకు స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ ను తప్పించగా.. అతనికి ఫఖర్ జమాన్, ఇఫ్తికర్ అహ్మద్ మద్దతుగా నిలిచి పాక్ క్రికెట్ బోర్డుపై మండిపడ్డారు. దీంతో వీరిద్దరికీ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించడంతో పాటు ఆస్ట్రేలియా, జింబాబ్వే జట్లతో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ లకు సెలక్టర్లు చోటు కల్పించలేదు.

ఇంగ్లండ్‌పై పాకిస్థాన్ టెస్టు సిరీస్ విజయం తర్వాత.. టెస్ట్ కెప్టెన్ షాన్ మసూద్ కేటగిరీ డి నుండి కేటగిరీ బికి ప్రమోట్ అయ్యాడు. ఇంగ్లాండ్ తో చివరి రెండు టెస్టులకు చోటు దక్కించుకోలేకపోయిన స్టార్ పేసర్ షాహీన్ అఫ్రిది కేటగిరీ ఏ నుంచి బికి దిగజారింది. బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ మాత్రమే ఏ కేటగిరిలో కొనసాగుతున్నారు.

కేటగిరి ఏ: బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్

కేటగిరి బి:నసీమ్ షా, షాహీన్ షా ఆఫ్రిది మరియు షాన్ మసూద్

కేటగిరి సి: అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, హరీస్ రవూఫ్, నోమన్ అలీ, సైమ్ అయూబ్, సాజిద్ ఖాన్, సల్మాన్ అలీ అఘా, సౌద్ షకీల్ షాదాబ్ ఖాన్

కేటగిరి డి: అమీర్ జమాల్, హసీబుల్లా, కమ్రాన్ గులాం, ఖుర్రం షాజాద్, మీర్ హంజా, మహ్మద్ అబ్బాస్ అఫ్రిది, మొహమ్మద్ అలీ, మహ్మద్ హురైరా, ముహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్, మహ్మద్ వసీం జూనియర్, ఉస్మాన్ ఖాన్

# పాకిస్థాన్ పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా 'రిజ్వాన్'



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ క్రికెట్ జట్టు పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా వికెట్ కీపర్/బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ ఎంపికయ్యాడు. ఆదివారం(అక్టోబర్ 27) మీడియా సమావేశంలో పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఈ విషయాన్ని వెల్లడించారు. అతనికి డిప్యూటీగా సల్మాన్ అలీ ఆఘాను నియమించారు. దాంతో, బాబర్ అజాం స్థానంలో రిజ్వాన్ టీ20, వన్డే జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. టెస్ట్ జట్టుకు షాన్ మసూద్ నాయకుడిగా కొనసాగనున్నాడు. రిజ్వాన్‌ను కెప్టెన్‌గా నియమించాలన్న పాక్ ప్రధాన కోచ్ గ్రాంట్ బ్రాడ్‌బర్న్ ప్రతిపాదనను సెలక్షన్ ప్యానెల్ సమర్థించిందని నివేదికలు వెల్లడించాయి. అతని నాయకత్వంలో పాక్ క్రికెట్ పూర్వవైభవాన్ని సాధిస్తుందని ఆ దేశ మీడియా కథనాలు ప్రసారం చేస్తోంది. వికెట్ల వెనుక చురుగ్గా ఉండే రిజ్వాన్.. భారత మాజీ కెప్టెన్ ధోనీలా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటాడని పేర్కొంది.

కెప్టెన్‌గా దేశవాళీ క్రికెట్‌లో సక్సెస్ మహ్మద్ రిజ్వాన్‌కు పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్), దేశవాళీ టోర్నమెంట్లలో జట్లను నడిపించిన అనుభవం ఉంది. ఈ 32 ఏళ్ల క్రికెటర్ 2021లో పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ముల్తాన్ సుల్తాన్ జట్టును విజయపథంలో నడిపించాడు. కెప్టెన్‌గా అతని మొదటి అసైన్‌మెంట్ ఆస్ట్రేలియాతో జరిగే వైట్-బాల్ సిరీస్. వచ్చే నెలలో మెన్ ఇన్ గ్రీన్ వైట్-బాల్ సిరీస్‌ల కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ టూర్‌లో ఇరు జట్ల మధ్య మూడు వన్డేలు, మూడు టీ20లు జరగనున్నాయి.

# గంభీర్ అంచనా తప్పలేదు.. ఏడాది ముందే సాంట్నర్‌ను పసిగట్టాడే

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ ఎప్పుడు ఎలా మాట్లాడతాడో ఒక అంచనాకు రావడం కష్టం. అతని ఉద్దేశ్యం ఏదైనా చేసే కామెంట్స్ మాత్రం బోల్డ్ గా ఉంటాయి. ఈ కారణంగానే ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. ధైర్యంగా చెప్పగలడు అని పేరున్నా అతను చేసే కామెంట్స్ కి విమర్శలు తప్పవు. ఎంతటి స్టార్ క్రికెటర్ అయినా ముక్కు సూటిగా మాట్లాడం ఇతని ప్రత్యేకత. తాజాగా అతను ఏడాది క్రితం చేసిన ట్వీట్ ఒకటి వైరల్ గా మారుతుంది. అదేంటో ఇప్పుడు చూద్దాం. మిచెల్ ప్రపంచ క్రికెట్ లో బెస్ట్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలర్. 2023 అక్టోబర్ లో గంభీర్ చేసిన ఈ ట్వీట్ అప్పుడు ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రపంచంలో ఇంతమంది స్టార్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లు ఉంటే.. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ ను గంభీర్ బెస్ట్ స్పిన్నర్ అంటున్నాడేంటి అనుకున్నారందరు. అయితే కట్ చేస్తే గంభీర్ అప్పుడు చేసిన వ్యాఖ్యలు నిజమేనేమో అనిపిస్తుంది. పూణే వేదికగా జరిగిన రెండో టెస్టులో సాంట్నర్ 13 వికెట్లు తీసుకొని టీమిండియా ఓడిపోవడంతో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్ లో 7 వికెట్లు తీసుకున్న ఈ కివీస్ ఆల్ రౌండర్.. సెకండ్ ఇన్నింగ్స్ లో 6 వికెట్లు పడగొట్టాడు. గిల్, జైస్వాల్, విరాట్ కోహ్లీ, సర్ఫరాజ్, అశ్విన్ వికెట్లను రెండు ఇన్నింగ్స్ ల్లో తీసుకున్నాడు. సాంట్నర్ స్పిన్ ధాటికి భారత బ్యాటర్ల వద్ద సమాధానమే లేకుండా పోయింది. తొలి టెస్టుకు తుది జట్టులో ఎంపిక కాని సాంట్నర్.. రెండో టెస్టులో స్పిన్ ఆల్ రౌండర్ గా జట్టులోకి వచ్చి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.



ఐశ్వర్య మీనన్ స్టైల్ గేమ్‌ను ఎలా చంపాలో చూపుతుంది



# కాస్మెటిక్ సర్జరీలపై కృతి సనోన్ అభిప్రాయమిదీ



అనన్య యొక్క ఫ్యాషన్ సెన్స్ ఎల్లప్పుడూ పాయింట్‌లో ఉంటుంది



'మిమీ' చిత్రంతో జాతీయ అవార్డ్ అందుకోవడం కృతి కెరీర్ కి కీలక మలుపు. ఆ తర్వాత పాజిటివ్ వైబ్స్ మొదలయ్యాయి. అంతకుముందు వచ్చిన ఆదిపురుష్ పరాజయాన్ని కూడా ఎవరూ పట్టించుకోలేదు. ఆ తర్వాత %-%క్రూ%-% సినిమాతో క్లీన్ బ్లాక్ బస్టర్ అందుకోవడం కృతికి కెరీర్ పరంగా కలిసొస్తోంది. ఇలాంటి ఉత్తమమైన దశలో, కీలక సమయంలో ఈ బ్యూటీ నిర్మాతగాను ఆరంగేట్రం చేసింది. కృతి తాజాగా ఎల్లే మ్యాగజైన్ కవర్ షూట్ లో మెరుపులు మెరిపించింది. అందుకు సంబంధించిన ఫోటోగ్రాఫ్స్ వైరల్ గా మారుతున్నాయి.

కృతి సనన్ నటించి నిర్మించిన %-%దో పట్టి%-% ఈ రోజు నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. కృతి పూర్తి స్వింగ్‌లో తన చిత్రాన్ని ప్రమోట్ చేస్తోంది. ఇటీవలి ఇంటర్వ్యూలో బొటాక్స్, కాస్మెటిక్ సర్జరీల గురించి మాట్లాడింది. తాను అందంగా కనిపించడం కోసం.. ముఖ్యంగా చిత్ర పరిశ్రమలో ఉండటం వల్ల ఒత్తిడిని అనుభవిస్తున్నానని అంది. అయితే అందం కోసం చికిత్స తీసుకునే వారి గురించి, కాస్మెటిక్ మార్పులకు లోనయ్యే వారి గురించి తాను తీర్పు చెప్పనని వ్యాఖ్యానించింది. యువతులు ఎల్లప్పుడూ పరిపూర్ణంగా కనిపించాలనే ఒత్తిడిని అనుభవించడం తనకు ఇష్టం లేదని కృతి తెలిపింది. శస్త్ర చికిత్స చేయించుకోవడం అనేది వారి ఇష్టం. దీనిపై నేను తీర్పు చెప్పను. మీ శరీరంలో కొంత భాగాన్ని మార్చడం ద్వారా బావుంటుందనిపిస్తే అది మీ ఇష్టం. అప్పుడు అది మీ నిర్ణయం. ఆ నిర్ణయంతో ఏం పొరపాటు జరిగినా ఎదుర్కోవాల్సింది కూడా మీరే.. అని కృతి అంది. ఇది మీ జీవితం, మీ శరీరం, మీ ముఖం. నేను దానికి తీర్పు ఇవ్వలేను. యువతులు ఎల్లప్పుడూ పరిపూర్ణంగా కనిపించాలనే ఒత్తిడిని అనుభవించకూడదని నేను అర్థం చేసుకున్నాను. ఎవ్వరూ ఎప్పుడూ పర్ఫెక్ట్‌గా కనిపించరని తాను కూడా అలా లేనని వివరించింది. మీరు వ్యానిటీపై ఆధారపడిన ఇలాంటి వృత్తిలో ఉంటే కొంతైనా అందంగా కనిపించాలని కోరుకుంటారు! అని కృతి చెప్పింది.

%-%దో పట్టి%-% చిత్రంలో కాజోల్, కృతి సనన్, షాహీర్ షేక్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంతో కృతి మొదటిసారి నిర్మాతగా మారింది. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించిన %-%దో పట్టి%-%లో కృతి ద్విపాత్రాభినయం చేయగా, కాజోల్ హత్యాయత్నం కేసును ఛేదించే పోలీసుగా నటించింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com